POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡم    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّ اَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్
నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్
అక్బర్

సంపుటి 2
సంచిక 44
వార్షిక చందా 300/-రూ॥

# బదర్
తెలుగు వార పత్రిక
The Weekly BADAR Qadian Telugu

www.akhbarbadrqadian.in

02 నవంబర్ 2017, 12 సఫర్ 1439 హి.ఖ, 02 నభువ్వత్ 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

**ఇతరుల కోసం తన విశ్వాసాన్ని ఏ వ్యక్తి కూడ వృధా చేయడు. ఒకవేళ గురు శిష్యుల అనుబంధము ఆ ఇరువురి మధ్యలో ఉన్నను, నేను ఒక అసత్య కథనమును అల్లినాను అందుకు నాకు సాక్ష్యమివ్వుము అని అడిగినచో ఆ శిష్యుడు తన హృదయంలో ఇతడు ఒక మోసగాడు, దుర్మార్గుడు ఇతనికి నేను సాక్ష్యమివ్వ వలెనా? నేను అనవసరముగా ఇతని శిష్యరికంలో చేరాను అని ఆలోచించును. కాని నేను ఈ పుస్తకములో పేర్కొన్న ప్రతి భవిష్యవాణికి కొన్ని వేల మంది శిష్యులు నా సత్యతకు నిదర్శనముగా నిలిచారు.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

82 వ నిదర్శనము: ఈ భవిష్యవాణి నా అనేక పుస్తకములలో ప్రచురించబడినది. **ఇన్నల్లాహ లా యుఘయ్యిరు మా బి ఖౌమిన్ హత్తా యుఘయ్యిర్ మాబి అన్ఫుసి హిం ఇన్నహు ఆవల్ ఖర్యత** అనగా ప్రజలు తమ హృదయాలను మార్చుకోనంత వరకు అల్లాహ్ తాలా ఆ మహామ్మరిని వారి నుండి దూరం చేయడు. మరియు సర్వ శక్తివంతుడైన అల్లాహ్ ఆ గ్రామమును తన ఆధినంలోకి తీసుకొనును. మరల ఇట్లనెను. **లౌ లాల్ ఇక్రాము లహలకల్ ముఖాము** అనగా నేను నీ గౌరవమును పట్టించుకోనిచో ఈ గ్రామమునంతయు నాశనం చేసేవాడిని. వారిలో ఏ ఒక్కరిని కూడ నేను వదిలి వేసేవాడిని కాను. మరల ఇట్లనెను. **వమా కానల్లాహు లి యుఅజ్జిబహుం వ అంత ఫీహిం** నీవు వారిలో ఉన్నా కూడ అల్లాహ్ వారిని నాశనం చేయాలని అనుకోవడం లేదు. గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా అల్లాహు తాలా **ఆవల్ ఖర్యత** అని పలికిన పదమునకు అర్థం అల్లాహ్ తాలా కొంత వరకు ఈ నగర వాసులను శిక్షించిన పిదప ఈ నగరమును తన ఆధినంలోకి తీసుకొని రక్షణ కల్పించును. అంతేగాని ఈ నగరంలో మహామ్మరియే వ్యాపించదని దీని అర్థం కాదు. ఆవా అనే పదము అరబి భాషకు చెందినది. దాని అర్థం ఒక వ్యక్తి కొంత కష్టాన్ని అనుభవించిన తరువాత రక్షణ పొందుటకు ఈ పదమును ఉపయోగిస్తారు. ఈ విషయమును గూర్చియే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను. **అలం యజిద్కా యతీమన్ ఫ ఆవా** అనగా అల్లాహ్ తాలా నిన్ను అనాథగా పొందెను. అనగా అనాథగా కొంత కాలం కష్టాలు అనుభవించిన పిదప నీకు రక్షణ కల్పించెను. మరల ఇట్లనెను. **ఆవైన హుమా ఇలా రబ్వతిన్ జాతి ఖరారిన్ వ మయీన్** అనగా మేము ఈసా మరియు అతని తల్లికి యూదులు వారిపై దౌర్జన్యం చేసిన తరువాత హజ్రత్ ఈసా అలైహిస్సలాంను సిలువపైకి ఎక్కించాలని చూసినప్పుడు మేము ఈసాను మరియు అతని తల్లిని పర్వతాలన్నింటిలో అతి పెద్ద పర్వతం వద్ద వారి ఇరువురికి రక్షణ కల్పించాము. అనగా కశ్మీర్‌లోని పర్వతం. అక్కడ స్వచ్ఛమైన నీటి నదులు గలవు. ఎంతో సౌకర్యవంతమైన, సుఖప్రదమైన ప్రాంతము అది. అదే విధముగా క ఆఫ్ ఆధ్యాయములో కూడ ఈ సూక్తి గలదు. **ఫ అవ్ హా ఇలల్ క ఆఫి యన్షుర లకుం రబ్బుకుం మిన్ రహ్మతిన్** అనగా గుహ వద్దకు రక్షణ కొరకు రమ్ము ఈ విధముగా అల్లాహ్ తాలా తన కరుణను మీపై కురిపించెను. అనగా మీరు దౌర్జన్య చక్రవర్తి నుండి రక్షణ పొందెదరు. మొత్తానికి ఆవా అనే పదం ఎల్లప్పుడు ఒక వ్యక్తి కొంత కష్టమును అనుభవించిన పిదప రక్షణలో చేరుకున్నచో ఉపయోగించడం జరుగుతుంది. ఇదే విధమైన భవిష్యవాణి ఖాదియాన్ గూర్చి గలదు. అందువలనే ఒకే ఒక్కసారి ఎంతో ఉధృతముగా ఖాదియాన్ నగరంలో ఈ మహామ్మరి వ్యాపించినది. ఆ తరువాత తగ్గు ముఖం పట్టినది. ఆ తరువాత సంవత్సరానికి ఒక్కరు కూడ ఆ మహామ్మరికి గురి అయ్యి మరణించలేదు. వాస్తవానికి చుట్టు ప్రక్కల గ్రామాలలో ఆ మహామ్మరి వలన కొన్ని వందల మంది మృత్యు వాత పడ్డారు.

83వ నిదర్శనము: నేను ఒకసారి చిన్న మస్జిద్‌కు ఆనుకొని ఉన్న మిద్దే మీద కూర్చొని ఉన్నాను. దానికి అల్లాహ్ తాలా బైఅతుల్ ఫికర్ అని నామకరణం చేసెను. ఆ సమయంలో హామిద్ అలి అనే నా సేవకుడు ఒకరు నా కాళ్ళు నొక్కుచుండెను. ఇంతలోనే నాకు సువార్తవాణి అందినది. **తరా ఫక్‌జన్ అలీమన్** అనగా అతిగా బాధ కల్గించే తోడ నొప్పిని నీవు చూసెదవు. నాకు సువార్త వాణి అందినదని నేను హామిద్ అలికి తెల్పితిని. అందుకు అతడు నాతో ఇట్లు అనెను. మీ చేతిపై పెరిగిన ఒక మాంసపు ముద్ద గలదు. బహుశా ఆ మాంసపు ముద్దను గూర్చి ఆ సువార్త వాణి అంది ఉండవచ్చును. అందుకు నేను వెంటనే అతనిని తొడ గూర్చి చెప్పినప్పుడు చేయి గురిం చి ఎలా అర్థం చేసుకోవాలి అని హెచ్చరించితిని. ఈ ఆలోచన సరైనది కాదు. ఆ మాంసపు ముద్ద ఎప్పుడు బాధించదు. అంతేగాకా ఆ సువార్త వాణిలో నీవు చూసెదవు అని పెర్కొనబడినది. అంతేగాని నీవు ఇప్పుడు చూస్తున్నావు అని పెర్కొనబడలేదు. ఆ తరువాత మేమిద్దరం పెద్ద మస్జిద్‌లో నమాజ్ సల్పుటకు అక్కడి నుండి లేచి వచ్చాము. క్రిందికి చేరుకునే సరికి ఇద్దరు వ్యక్తులు గుర్రంపై ప్రయాణిస్తూ నావద్దకు చేరుకొనిరి. వారు ఇద్దరు బక్కపల్చగా ఉన్నారు. వారి వయస్సు కూడ బహుశా 20 సంవత్సరాల లోపు ఉంటుంది. వారు నన్ను చూస్తు నిలిచున్నారు. వారిలో ఒకరు నాతో ఇట్లనెను. ప్రక్క గుర్రం పై ఉన్న నా సోదరుడు తొడ నొప్పి వలన చాలా బాధ పడుచున్నాడు. బాధను భరించలేక పోవుచున్నాడు. అందుకే నేను అతనిని తీసుకొని మీ వద్దకు వచ్చాను. మీరే ఏదో ఒక వైద్యం చేయగలరు. అప్పుడు నేను హామిద్ అలితో అల్ హంద్ లిల్లాహ్ అని పలుకుచూ ఇలా అన్నాను. నాకు అందిన సువార్త వాణి ఎంత తొందరగా పూర్తి అయినదో చూడుము. కేవలం మనము మిద్దే పై నుండి క్రిందికి వచ్చునంతలోనే అది పూర్తి అయినది. నేటికి షేక్ హామిద్ అలి జీవించియే ఉన్నాడు. వచ్చిన వ్యక్తి కూడ గులాం నబి ప్రాంతానికి చెందిన వాడు. వారిద్దరు నా సన్నిధిలోనే ఉన్నారు. ఇతరుల కోసం తన విశ్వాసాన్ని ఏ వ్యక్తి కూడ వృధా చేయడు. ఒకవేళ గురు శిష్యుల అనుబంధము ఆ ఇరువురి మధ్యలో ఉన్నను, నేను ఒక అసత్య కథనమును అల్లినాను అందుకు నాకు సాక్ష్యమివ్వుము అని అడిగినచో ఆ శిష్యుడు తన హృదయంలో ఇతడు ఒక మోసగాడు, దుర్మార్గుడు ఇతనికి నేను సాక్ష్యమివ్వ వలెనా? నేను అనవసరముగా ఇతని శిష్యరికంలో చేరాను అని ఆలోచించును. కాని నేను ఈ పుస్తకములో పేర్కొన్న ప్రతి భవిష్యవాణికి కొన్ని వేల మంది శిష్యులు నా సత్యతకు నిదర్శనముగా నిలిచారు.

**(హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 243-246)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## సంపాదకీయం: –

## జామిఅ అహ్మదియ్యాలో విద్యాభ్యాస శుభములు

✦ ✦ ✦

وَلْتَكُن مِّنكُمْ أُمَّة يَدْعُونَ إِلَى الْخَيْرِ وَيَأْمُرُونَ بِالْمَعْرُوفِ وَيَنْهَوْنَ عَنِ الْمُنكَرِ وَأُولَئِكَ هُمُ الْمُفْلِحُونَ

(ఆలె ఇమ్రాన్: 105) అనగా మీలో కొందరు ఒక సంఘముగా ఏర్పడి ప్రజలను ఉత్తమత్వము వైపు ఆకర్షించి ఉత్తమత్వమును నేర్పి దౌష్ట్యము నుండి దూరముగా నుండు నట్లు చేయవలెను. ఇట్టి వారికే విజయము చేకూరును

اسلام چیز کیا ہے خدا کے لئے فنا — ترکِ رضائے خویش پئے مرضیٔ خدا

خدا سے وہی لوگ کرتے ہیں پیار — جو سب کچھ ہی کرتے ہیں اُس پر نثار

అనగా దేవుని కొరకు అంకితమగుట, దేవుని ఇష్టముకై తన ఇష్టమును వీడుటయే ఇస్లాం.

దేవుని కొరకు సర్వమును అంకితము చేసినవారే అతన్ని ప్రేమింతురు.

అల్లాహ్‌ను ఆరాధించుట, సర్వము అతనికే అంకితము చేయుట మానవ జీవిత జన్మ ఉద్దేశము. మరో రకంగా దేవుని కొరకు జీవితమును అంకితము చేయుట అని అనవచ్చును. ప్రతి యుగములో ఈ దైవ అంకిత ప్రాముఖ్యత, అవసరము యుండెను. అవతరించిన సందేశహరులందరు జీవితము అంకితము చేసిన వారే. వారు దైవాంకిత సజీవ రూపములను నెలకొల్పి బలిదానము, త్యాగ ఉత్తేజమును మానవుల హృదయములలో గట్టిగా నెలకొల్పిరి. తద్వారా మానవుడు తన ప్రియమైన ప్రాణమును త్యాగము చేయుటకు కూడ వెనుకాడలేదు.

పాఠకులారా! జీవితము అంకితము చేయు ఆరంభము దేవుని ఈ ఆజ్ఞ أَلَسْتُ بِرَبِّكُمْ తో అయ్యెనని పవిత్ర ఖుర్ఆన్ ద్వారా తెలియును. ఇటుల తన ప్రేమపూర్వక భావమును మానవుని హృదయములో ఏర్పరచి ఆ భావమును పెంపొందించుటకు తన ప్రతినిధి హజ్రత్ ఆదమ్‌ను భూమికి పంపెను. వారు దేవుని పిలుపును స్వీకరించిరి. అల్లాహ్ ప్రేమలో నిమగ్నమై తన పూర్తి జీవితమును అంకితము చేసిరి. ఇటులనే అబుల్ అన్బియా హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలాం ఈ మార్గములో ఎంతటి గొప్ప త్యాగములు సమర్పించిరనగా ప్రపంచము మనుగడ సాగించునంత వరకు వారి కొరకు దయానుగ్రహ ప్రార్థనలు చేయుట విశ్వాసుల సమూహముపై విధించబడెను. అల్లాహ్ ఆదేశము మేరకు తమ ప్రియమైన సతీమణి, గారాల కుమారుని జీవితము, మరణమును లెక్క చేయకుండా నీరు, నీడ లేని ఎడారి ప్రాంతములో వదులటయే కాక సంపూర్ణ విశాల హృదయముతో وَجَّهْتُ وَجْهِيَ لِلَّذِي فَطَرَ السَّمَاوَاتِ وَالْأَرْضَ حَنِيفًا అనగా నేను భూమ్యాకాశములను పుట్టించిన వాని వైపు ఆకర్షింపబడుచు, నా శ్రద్ధను మళ్లించితినని తెలిపి أَسْلَمْتُ لِرَبِّ الْعَالَمِينَ అనగా నేను సర్వలోక నాథునికి విధేయుడనని ప్రకటించిరి. జీవితాంకిత మైదానములో ఇబ్రాహీమ్ కుమారుడు హజ్రత్ ఇస్మాయీల్ త్యాగము కూడ సాటిలేని త్యాగము. హజ్రత్ ఇబ్రాహీమ్ ఈ దృఢసంకల్ప కుమారుడు ఎగిరి దునికే వయస్సునకు చేరినప్పుడు తన వృద్ధ తండ్రి దైవస్వప్నమును బాహ్య రూపంలో పూర్తి చేయుటకు తన ప్రియమైన ప్రాణ త్యాగమును ఈ పదములలో సమర్పించిరి. يَا أَبَتِ افْعَلْ مَا تُؤْمَرُ سَتَجِدُنِي إِن شَاءَ اللَّهُ مِنَ الصَّابِرِينَ (అస్సాఫ్ఫాత్:103) అనగా ఓ నా తండ్రి! నీకు ఆదేశించునట్లు చేయుము. అల్లాహ్ కోరినచో నీవు నన్ను నిశ్చయముగా సహనము వహించు వారిలో పొందెదవు.

ఈ ప్రత్యేక సందేశహరులలో ప్రథమ స్థానము మన ప్రియతమ నాయకులు విధేయతార్హులు ఖాతమున్నబియ్యీన్ హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం కలిగియుండిరి. వారు దైవ మార్గములో జీవితాంకిత భావమును అత్యున్నత స్థాయికి చేర్చిరి. పవిత్ర ఖుర్ఆన్ వారి హృదయ భావాలను, ఆత్మ పిలుపును శాశ్వతముగా ఈ అక్షరములలో భద్రపరచెను.

قُلْ إِنَّ صَلَاتِي وَنُسُكِي وَمَحْيَايَ وَمَمَاتِي لِلَّهِ رَبِّ الْعَالَمِينَ (అల్ అన్ఆమ్:163) అనగా నీవు ఇట్లనుము. నా ఆరాధన, నా బలిదానములు, నా జీవితము, నా మరణము సర్వలోకాల ప్రభువైన అల్లాహ్ కొరకే.

ఈ కాలములో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక సుపుత్రుడు, సంపూర్ణ దాసుడు, నిజమైన ప్రేమికుడు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం మరల జీవింపజేసి చూపిరి. తమ ప్రియమైన యజమాని అడుగుజాడలో నడుచుచు ఇస్లాం జీవితము కొరకు తమ ప్రాణము, ధనము, గౌరవము, తమ సర్వ శక్తులు, సామర్థ్యములు ఇట్లనుచు అంకితము చేసిరి.

وقف راتو کنم گر جاں دھندم صد ہزار

అనగా ఒక లక్ష సార్లు నాకీ ప్రాణమివ్వబడినా ఈ మార్గములోనే అంకితము చేయుదును.

అంకితములో అనన్య శుభములు, అనంత లాభములు గలవు. అందుకే సందేశహరులు తమ దైవ కార్య పరిపూర్ణత పరంపరలో అంకితపు లాభములు, శుభములను తమ ఉనికి వరకే పరిమితము చేయక ప్రతి కాలములో 'అల్లాహ్ కొరకు నా సహాయకులెవరు' అని ప్రకటించి, విశ్వాసుల సమూహము దైవ ధర్మము కొరకు తమ జీవితములను అంకితము చేయవలెనని పిలుపునిచ్చిరి. విశ్వాసులలోని ఒక వర్గము సదా సందేశహరుని పిలుపును స్వీకరించి తమ జీవితములను సమర్పించిరి.

జీవితాంకిత ప్రేమికులలో సదుద్దేశముతో సమర్పించిన హజ్రత్ ఆదమ్ అలైహిస్సలాం కుమారుడి జీవితాంకిత మనోహర అంగీకారమును فَتُقُبِّلَ مِنْ أَحَدِهِمَا (అల్ మాయిదహ్: 28) అనగా ఒకని బలి స్వీకరించబడెను అను ప్రేమ పూర్వక పదములలో పవిత్ర ఖుర్ఆన్ ప్రస్తావించెను. అనంతరం పవిత్ర తల్లి హజ్రత్ మర్యమ్ అలైహస్సలాం సంతానమును అంకితము చేయు ఉత్తేజమును పవిత్ర ఖుర్ఆన్ فَتَقَبَّلَهَا رَبُّهَا بِقَبُولٍ حَسَنٍ **(ఆలె ఇమ్రాన్:38)** అనగా ఆమె ప్రభువు ఆమెను ఉత్తమముగా స్వీకరించెను. అను పదములలో కొనియాడెను. ఇటువంటి అసాధారణ త్యాగ ఉదాహరణలున్నను మనము రసూలె అక్రమ్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర కాలమును చూసినప్పుడు ప్రవక్త అనుచరులు ఈ విశ్వాసపు హక్కును ఎంత గొప్పగా నిర్వర్తించిరనగా సింహాసనాధీషుడైన అల్లాహ్ వారి గురించి رَّضِيَ اللَّهُ عَنْهُمْ وَرَضُوا عَنْهُ (అల్‌బయ్యినహ్: 9) అనగా అల్లాహ్ వారితో రాజీ పడెను. వారు అతనితో రాజీ పడిరని సాక్ష్యమిచ్చినట్లు తెలియును.

అంకితపు కథ ఇక్కడితోనే ముగియదు. وَآخَرِينَ مِنْهُمْ భవిష్యవాణి ప్రకారము తన ప్రత్యేక దయానుగ్రహముతో అల్లాహ్ అహ్మదియ్య సంస్థ రూపంలో విశ్వాసుల ఒక సమూహమును సిద్ధము చేసెను. ప్రవక్త (సల్లం) అనుచరుల వలె మహా గొప్ప ఉదాహరణలను మరల నెలకొల్పుటయే కాక ప్రతి ఉదయించు దినము وَلَلْآخِرَةُ خَيْرٌ لَّكَ مِنَ الْأُولَى (అజ్జుహా:5) అనగా నిశ్చయముగా పరలోకము నీ కొరకు ప్రతి మొదటి స్థితి కంటే ఉత్తమమైనది. ఆచరణాత్మక విశ్లేషణ అగుచు అంకిత మైదానములో

جان دی دی ہوئی اُسی کی تھی — حق تو یہ ہے کہ حق ادا نہ ہوا

అతడే ప్రాణమిచ్చెను. కాని సరైన హక్కు చెల్లించలేదని ప్రకటించుచు ప్రాణ, ధనమే గాక అన్ని రకాల త్యాగములను దైవ మార్గములో సమర్పించుచు విశ్వసనీయతపు

( 10 వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

అల్లాహ్ తఆలా కృపానుసారము నేడు మజ్లిస్ అన్సారుల్లాహ్ ఇంగ్లాండ్ వార్షిక ఇజ్తిమా ప్రారంభమగుచున్నది. కావున ఈ సందర్భమున నేను అన్సారుల్లాహ్‌కు ఒక ముఖ్యమైన, ప్రాథమిక విషయమైన నమాజ్‌ను గూర్చి సూచించదలిచాను. ప్రతి విశ్వాసిపై నమాజ్ విధి గావించబడెను. కాని 40 సంవత్సరముల నిండిన వారికి పెరుగుచున్న మా వయస్సు వలన మా జీవితములోని ఒక్కొక్క రోజు తగ్గుచున్నది అందుకే అల్లాహ్ తఆలా ప్రార్థనల వైపు, నమాజ్‌ల వైపు అధిక శ్రద్ధను చూపించవలెనను భావన కల్గవలెననే ఆలోచన రావలెను. నేను అల్లాహ్ తఆలా ఆస్థానములో హాజరగు రోజు వేగంగా వస్తున్నది. అక్కడ మన ప్రతి కర్మను పరిగణంలోకి తీసుకోబడును. కావున మరణము తర్వాతి జీవితము, ప్రళయ దినముపై నమ్మకము గల ప్రతి విశ్వాసి మేము అల్లాహ్ తఆలా హక్కులు చెల్లించాలి, అతని దాసుల హక్కుల కూడ చెల్లించాలని చింతించవలెను.

తాము ఎంత వరకు నమాజ్‌ను పాటించుచున్నారో, తమ సంతానమునకు ఏ విధముగా ఆదర్శమును చూపుచున్నారో, వారి నమాజుల దశ, స్థితి ఏ విధముగా ఉన్నది? విధి లేదా భారముగా భావించి మనము నమాజులు సలుపుచున్నామా? లేదా వాస్తవముగా అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు మనమిదంతా చేయుచున్నామా ? అని ప్రతి నాసిర్ ప్రత్యేకంగా ఆత్మ పరిశీలన చేసుకోవలెను.

కనుక నమాజ్‌ల ఆనందము, సంతోషమును పొందుటకు అల్లాహ్ తఆలా శుభములను పొందుట అనివార్యము. అల్లాహ్ తఆలా శుభమును యాచించుటకు అతని ముందే మోకరిల్లవలెను. వస్తూ, పోతూ, అనుక్షణం అతన్నే స్మరించుకోవలెను. దుఃఖకర స్థితి అతనితోనే యాచించవలెను. మానవుడు ఈ స్థితిని కల్పించుకున్నప్పుడే నమాజ్ యొక్క మాధుర్యం లభించును.

గుర్తుంచుకోవలసిన మరొక విషయం ఏమిటనగా, అసలైన నమాజ్ కేవలం దుఆల ద్వారనే లభిస్తుంది. అన్యారాధులను ఆర్జించడం ఒక పౌరుషం గల విశ్వాసికి ఏ మాత్రం తగదు. ఎందుకనగా ఆర్జించుటకు అర్హుడు కేవలం అల్లాహ్ ఒక్కడే. మానవుడు భయభ్రాంతుడై అల్లాహ్‌ను ఆర్జించనంత వరకు, అతనిని ప్రశ్నించనంత వరకు వాస్తవానికి అతడు ఒక స్వచ్ఛమైన ముస్లింగా, స్వచ్ఛమైన విశ్వాసిగా పరిగణించబడుటకు అర్హుడు కాదని గ్రహించుము. మానవుని అంతర్గత, బహిర్గత శక్తి సామార్థ్యములన్నియు కేవలం అతని ఆస్థానంలో మోకరిల్లుటయే ఇస్లాం వాస్తవికత. ఒక పెద్ద ఇంజన్ అనేక చిన్న చిన్న డబ్బాలను నడిపించినట్లుగా, మానవుడు కూడ తన ప్రతి పనిని పెద్ద ఇంజన్ అనబడే ఆ అల్లాహ్‌కు అనుసంధానం చేసి నడిపించనంత వరకు అతడు దేవుని దైవత్వంను ఏవిధముగా విశ్వసించగలడు.

మనమందరము నిజమైన రీతిలో ఏకేశ్వరవాదమును స్థాపించువారమగుదుము గాక! తమ నమాజులను రక్షించు వారమగుదుము గాక! ఆనందముతో కూడిన నమాజులు చేయువారమగుదుము గాక! దైవేతరులను ఆరాధకులుగా చేసే బదులు మనము సదా అల్లాహ్ తఆలాను నిజమైన ఆరాధకునిగా చేసుకొనువారమగుదుము గాక! (ఆమీన్)

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 29 సెప్టెంబర్ 2017 (29 తబూఖ్ 1396 హి.షు) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

అల్లాహ్ తఆలా కృపానుసారము నేడు మజ్లిస్ అన్సారుల్లాహ్ ఇంగ్లాండ్ వార్షిక ఇజ్తిమా ప్రారంభమగుచున్నది. కావున ఈ సందర్భమున నేను అన్సారుల్లాహ్‌కు ఒక ముఖ్యమైన, ప్రాథమిక విషయమైన నమాజ్‌ను గూర్చి సూచించదలిచాను. ప్రతి విశ్వాసిపై నమాజ్ విధి గావించబడెను. కాని 40 సంవత్సరముల నిండిన వారికి పెరుగుచున్న మా వయస్సు వలన మా జీవితములోని ఒక్కొక్క రోజు తగ్గుచున్నది అందుకే అల్లాహ్ తఆలా ప్రార్థనల వైపు, నమాజ్‌ల వైపు అధిక శ్రద్ధను చూపించవలెనను భావన కల్గవలెననే ఆలోచన రావలెను. నేను అల్లాహ్ తఆలా ఆస్థానములో హాజరగు రోజు వేగంగా వస్తున్నది. అక్కడ మన ప్రతి కర్మను పరిగణంలోకి తీసుకోబడును. కావున మరణము తర్వాతి జీవితము, ప్రళయ దినముపై నమ్మకము గల ప్రతి విశ్వాసి మేము అల్లాహ్ తఆలా హక్కులు చెల్లించాలి, అతని దాసుల హక్కుల కూడ చెల్లించాలని చింతించవలెను. అందుకై తమ వంతు కృషి చేయుచు, అల్లాహ్ తఆలా హక్కులు చెల్లిస్తూ, అతని ఆస్థానములో హాజరు కావలెను.

నమాజ్ సల్పుమని అల్లాహ్ తఆలా సూచించిన ప్రతి సారి, క్రమం తప్పకుండా, నిర్ణీత సమయములో, సామూహికంగా నమాజ్ సల్పుమని కూడ సూచించెను. నమాజ్‌ను స్థిరపర్చుమని కూడ అదేశించెను. నమాజ్‌ను స్థిరపర్చడమనగా నిర్ణీత సమయములో, క్రమం తప్పకుండా సామూహికంగా నమాజ్‌ను సలుపుటయే అని అర్థం. కాని అనుభవం ద్వార తెలిసిన దేమనగా, అన్సారుల్లాహ్ వారు కూడ తమ నివేదికలను పరిశీలిస్తారు కావచ్చును, పరిశీలించవలెను. పరిపక్వత, అనుభవ దశకు చేరిన అన్సార్ కూడ సామూహిక నమాజ్ పట్ల ఆశించిన మేరకు శ్రద్ధ చూపడం లేదు. కావున తమ ప్రతి సభ్యుడు నమాజ్‌ను క్రమం తప్పకుండా సల్పునట్లుగా అన్సారుల్లాహ్ ప్రత్యేక శ్రద్ధను చూపవలెను. అంతేగాకుండా ప్రతి నాసిర్ తనకు తాను ఆత్మ పరిశీలన చేసుకుంటూ స్వయముగా సామూహిక నమాజ్‌కు అలవాటు పడే విధముగా ప్రయత్నించవలెను. అనారోగ్యము లేదా మరో అనివార్య పరిస్థితి తప్ప సామూహిక నమాజ్ సలుపుటకు శక్తిమేర ప్రయత్నించవలెను. మస్జిద్ గాని నమాజ్ కేంద్రము గాని సమీపములో లేనిచో ఆ ప్రాంతపు కొందరు వ్యక్తులు గుమికూడి ఎవరో ఒకరి గృహములో సామూహిక నమాజ్ సలుపగలరు. ఈ సౌకర్యము కూడ లేనిచో ఇంటి సభ్యులు కలిసి సామూహిక నమాజ్ చదవవచ్చును. తద్వారా పిల్లలకు, నవయువకులకు నమాజ్, సామూహిక నమాజ్ ప్రాముఖ్యత తెలియును.

అల్లాహ్ తఆలా ధర్మమును స్థాపించుటకు, దానిని ఆచరించుటకు, ఆచరింపజేయుటకు తమ వంతు కృషి చేసినప్పుడే అన్సారుల్లాహ్

వాస్తవముగా అన్సారుల్లాహ్ అనబడుదురు. మానవ జన్మ ఉద్దేశమైన దైవారాధనను పాటించనిచో, తమను పర్యవేక్షకులుగా చేయబడిన వారితో చేయించనిచో లేదా అమలు చేయించుటకు ప్రయత్నించనిచో, తమ ఆదర్శమును చూపనిచో అప్పుడు వారు కేవలము నామమాత్రపు అన్సారుల్లాహ్‌గా మిగులుతారు. నేడు ఖడ్గములు, బాణములతో యుద్ధము జరగడం లేదు. కనుక ఆ యుద్ధ సహాయకుల అవసరం మనకు లేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. దుఆ అను ఆయుధం ఒక్కటే మనకు విజయం చేకూర్చును. (మల్ఫూజాత్ సంపుటి 9, పుట 28, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్) కావున అన్సారుల్లాహ్‌గా గుర్తించబడుటకు దుఆ అను ఆ ఆయుధమును నేడు వినియోగించవలసిన అవసరమున్నది. ఇందుకు అల్లాహ్ తఆలా సూచించిన పద్ధతి ప్రకారము ఈ ఆయుధమును వినియోగించవలెను. ఇలా ఆచరించినప్పుడే మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసిన హక్కును చెల్లించిన వారమగుదుము. అలా కానిచో " నా మాటలను విననిచో, తమలో ఉత్తమ లక్షణాలను అలవర్చుకొననిచో, ప్రార్థనల హక్కు చెల్లించనిచో నాతో బైఅత్ చేయుట నిరుపయోగమగును" అని వారు పదే పదే తెల్పి చెప్పిరి.

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 140, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

కనుక తాము ఎంత వరకు నమాజ్‌ను పాటించుచున్నారో, తమ సంతానమునకు ఏ విధముగా ఆదర్శమును చూపుచున్నారో, వారి నమాజుల దశ, స్థితి ఏ విధముగా ఉన్నది? విధి లేదా భారముగా భావించి మనము నమాజులు సలుపుచున్నామా? లేదా వాస్తవముగా అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు మనమిదంతా చేయుచున్నామా ? అని ప్రతి నాసిర్ ప్రత్యేకంగా ఆత్మ పరిశీలన చేసుకోవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వివిధ సందర్భములలో వివిధ చోట్ల మనకు పదే పదే నమాజ్ ప్రాధాన్యత, దాని అనివార్యత, దాని ఉపయోగము, దానిని సలుపు పద్ధతి, దాని ఉద్దేశము, దాని తత్వము, దాని సమయముల జ్ఞానము అనగా వివిధ అంశములను విభిన్న పద్ధతులలో వివరించిరి. వారి పలు ఉపదేశములను నేనిప్పుడు మీ ముందు ప్రస్తావించెదను. అవి వాటి ప్రాముఖ్యత, వివేకమును తెలుపును.

క్రమం తప్పకుండా వరుసగా నమాజులు చదువుట గురించి ఉపదేశిస్తూ ఒక సమావేశములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి: " క్రమం తప్పకుండా నమాజులు సలుపగలరు. కొందరు ఒక్క నమాజ్ మాత్రమే చదువుతారు. నమాజ్ మినహాయించ బడదని, తుదకు సందేశహరులకు కూడ మినహాయించబడలేదని వారు గుర్తుంచుకోవలెను. ఒక హదీసులో ఇట్లు గలదు. హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఇస్లాంను స్వీకరించిన ఒక క్రొత్త బృంధము వచ్చి, నమాజ్ నుండి మినహాయింపును కోరెను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణ లేని ధర్మము శూన్యమని సమాధాన మిచ్చిరి. కనుక అల్లాహ్ తఆలా ఆదేశముల మేరకు నడుచుకోవాలనే ఈ విషయమును మీరు శాశ్వతముగా గుర్తుంచుకోగలరు. అల్లాహ్ తఆలా ఇట్లనెను. అల్లాహ్ తఆలా సంకేతములలో ఒక సంకేతమేమనగా భూమ్యాకాశములు కేవలం అతని ఆజ్ఞతోనే స్థిరముగా ఉన్నవి. స్వభావముల వైపు ఆకర్షితులయ్యే కొందరు వ్యక్తులు ప్రకృతి పరమైన ధర్మమును కూడ అనుసరించ వలెనని సూచించెదరు. ఆరోగ్య రక్షణ సూత్రములను పాటించనిచో దైవభీతి, పవిత్రతతోవే విధముగా ప్రయోజనం పొందగలమని ప్రశ్నిస్తుంటారు. కావున గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమిటనగా కొన్ని సందర్భాలలో మందులు కూడ పని చేయవు, ఆరోగ్యపరంగా తీసుకున్న రక్షణ చర్యలు కూడ ఎందుకు తోడ్పడవు, మందులు ప్రభావం చూపలేవు, వైద్యుని సూచనలు పని చేయవు. కాని కేవలం అల్లాహ్ అనుగ్రహం ఉన్నచో క్షీణదశలో ఉన్న ప్రతీది క్షేమదశకు చేరుకొనును, ఇది కూడ దేవుని సంకేతాలలో ఒక అద్భుత సంకేతం."

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 263, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

అందుకే ప్రతి ఒక్కరు అల్లాహ్‌తో అనుబంధమును పెంచుకోవలెను. అందుకోసం ఉత్తమమైన మార్గం ఆరాధన. ఆ ఆరాధన అనగా నమాజ్‌ను సల్పడం.

మరల నమాజ్ ప్రాముఖ్యత, దాని అవసరము, నమాజ్‌ను ఏ స్థితిలో సలుపవలెను అను విషయములను విరిస్తూ ఒక సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: " నమాజ్ ఏమిటి ? ఇదొక ప్రత్యేకమైన దుఆ. కాని ప్రజలు దీనిని రాజుల కప్పంగా భావిస్తున్నారు. దేవునికి వీటి అవసరమేమిటని అవివేక ప్రజలు తెలుసుకోవడం లేదు. ఆ సర్వశక్తివంతమైన దేవునికి మానవుని దుఆలు, స్మరణల అసవరమేమిటి?. వాస్తవానికి వీటి ద్వారా మానవునికే లాభము చేకూరుతుంది. అంతేగాకా ఈ పద్ధతి వలన మానవుడు తన ఉద్దేశమును పొందగలడు. ప్రార్థనలు, దైవభీతి, ధార్మికత పట్ల ప్రజలకు గల అశ్రద్ధ చూచినచో నాకు చాలా బాధ కలుగుతుంది. నేడు వాటి స్థానమును విషపూరితమైన ఒక ఆచారము ఆక్రమించుకున్నది. అందువలనే ప్రజలకు దేవునిపై గల భక్తి రోజు రోజుకు క్షీణిస్తున్నది. ఫలితముగా ప్రార్థనలో కలుగవలసిన ఆనందము కలుగడం లేదు. ఒక ప్రత్యేక గుణము, అభిరుచి లేకుండా ప్రపంచములో ఏ వస్తువును కూడ అల్లాహ్ తాలా సృష్టించలేదు. ఏ విధముగానైతే ఒక వ్యాదిగ్రస్తుడు తన వ్యాది వలన గుమగుమలాడే వంటకాల రుచిని ఆస్వాదించలేడో, వాటిని చప్పగా, చేదుగా భావించునో అదే విధముగా ప్రార్థనలలో భక్తి, పారవస్యం లభించని వారు కూడ తమ ఆధ్యాత్మిక వ్యాది పట్ల కలత చెందవలెను. ఎందుకనగా నేను ముందుగా తెల్పినట్లు ఒక ప్రత్యేక గుణము, అభిరుచి లేకుండా ప్రపంచములో ఏ వస్తువును కూడ అల్లాహ్ తాలా సృష్టించలేదు. పైగా అల్లాహ్ తాలా మానవున్ని తన ప్రార్థన కొరకు పుట్టించెను. అలాంటప్పుడు ఆ ప్రార్థనలో వారికి భక్తి పారవశ్యంలు ఎందుకు కలుగడం లేదు. ప్రార్థనలలో భక్తి పారవశ్యంలు తప్పకుండా ఉంటాయి, కాని వాటిని ఆస్వాదించేవారు కూడ ఉండాలి కదా?. అందుకే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను. వమా కల్కతుల్ జిన్నా వల్ ఇన్సా ఇల్లా లి యాబుదూన్. (అజ్జారియాత్: 57). మానవుడు ప్రార్థన కొరకే పుట్టించబడినప్పుడు ప్రార్థనలో అతనికి భక్తి పారవశ్యంలు కలుగుట చాలా ముఖ్యము. ఈ విషయంలో మనము మన రోజువారి చర్యల ద్వారా అనుభూతిని పొందవచ్చును. ఉదా॥ ఆహారము, అన్నపానీయాలు మానవుని కొరకు పుట్టించబడెను. వాటిలో అతడు ఒక రకమైన ఆనందమును, మాధుర్యంను పొందదడం లేదా?. ఈ రుచిని ఆస్వాదించుటకు అతని నోట్లో నాలుక లేదా?. ఒక అందమైన వస్తువును చూసినచో వృక్షములు, కొండలు కోనలు, జంతువులు, మానవులు అనుభూతిని పొందలేవా?. హృదయం ఆనందంతో, చేవులు సంగీతంతో పొంగి పొర్లిపోవా?. అలాంటిది ప్రార్థనలో భక్తి పారవశ్యతయే ఉండదను విషయంను ఖండించుటకు ఇంతకన్న వేరొక ఆధారమును చూపించవలెనా?." మరల వారిట్లనిరి: " అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను: నేను స్త్రీ, పురుషులను ఒక జతగా పుట్టించాను. పురుషునిలో భావాలను రేకెత్తించాను. అందులో ఎలాంటి బలవంతమును ప్రదర్శించమని ఆదేశించలేదు. ఆ భావాలలో ఒక మాధుర్యమును పుట్టించెను. కేవలం సంతానోత్పత్తి కోసమే పరిమితం చేసినచో ఆ భావాలకు ఎలాంటి అర్థం ఉండదు. అందుకే ప్రార్థన కూడ భారము లేదా ట్యాక్స్ కాదని నిశ్చయముగా తెలుసుకో. ఇందులో ఒక ఆనందము,

మధురము గలదు. ఆ ఆనందము, మధురము ప్రపంచ ఆనందముల కంటే ఎంతో గొప్పది, అద్భుతమైనది. కావున ఒక రోగి గుమగుమలాడే వంటకాల రుచిని ఆస్వాదించలేడో అలాగే ప్రార్థనలతో రుచిని పొందలేని మానవుడు కూడ దురదృష్టవంతుడితో సమానం."

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 159-160 ఎడిషన్ 1985. ప్రచురణ ఇంగ్లాండ్)

నమాజ్‌ల వైపు శ్రద్ధ చూపకపోవడం మానవుని బలహీనతగా చెప్పుకోవచ్చును. నమాజ్‌లో భక్తి పారవశ్యం లభించడం లేదని నమాజ్‌నే వదిలివేయడం అల్లాహ్ అనుగ్రహాలను దూరం చేసుకోవడమే అవుతుంది. కావున ఇలాంటి స్థితి కల్గిన వారు మనలో ఉన్నచో వారు ఈ విషయంలో తప్పక చింతించవలెను.

భక్తి పారవశ్యంతో కూడిన నమాజ్ అనగా ఏమిటి?, దానిని ఎలా సాధించుకోగలము? అనే విషయాన్ని తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: " గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా ఈ నమాజ్ ద్వారా ధార్మికతను, ప్రాపంచికమును చక్కదిద్దుకోవచ్చును. కాని అనేకులు సల్పే నమాజ్‌లు వారిపైనే శపిస్తున్నాయి. ఈ విషయమును గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను. **ఫవై లుల్లిల్ ముసల్లీన్, అల్లజీన హుం అన్ స్వాలాతి హిం సాహూన్.** (మావూన్: 5-6). అనగా "కనుక ఆ ప్రార్థన సలుపు వారు నాశనమగుగాక! ఎవరైతే తన ప్రార్థన నమాజ్ నుండి ఏమారి వుందురో". నమాజ్ చదవడంతో మానవుడు అన్ని రకాల దుష్కార్యములు, దుర్లజ్జతల నుండి రక్షించబడును. ఇలాంటి నమాజ్‌లు సల్పు సామార్థ్యం మానవుని చేతిలో ఉండదు. ఈ సామార్థ్యం అల్లాహ్ తాలా సహాయ, సహకారములు లేకుండా సాధ్యం కాదు. మానవుడు దుఆలలో నిమగ్నం కానంత వరకు ఈ భక్తి, పారవశ్యంలు లభించవు. అందుకే మీ పగలు, రాత్రులు దుఆలు లేకుండా గడవకూడదు

(మల్ఫూజాత్ సంపుటి సంపుటి 10, పుట 66-67, ఏడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

కనుక నమాజ్‌ల అనందము, సంతోషమును పొందుటకు అల్లాహ్ తఆలా శుభములను పొందుట అనివార్యము. అల్లాహ్ తఆలా శుభమును యాచించుటకు అతని ముందే మోకరిల్లవలెను. వస్తూ, పోతూ, అనుక్షణం అతన్నే స్మరించుకోవలెను. దుఃఖకర స్థితి అతనితోనే యాచించవలెను. మానవుడు ఈ స్థితిని కల్పించుకున్నప్పుడే నమాజ్ యొక్క మాధుర్యం లభించును.

మరల వారు నమాజ్‌లో మాధుర్యం రాకపోవడానికి గల కారణం అందుకు తగిన పరిష్కారమును సూచించుతూ ఇట్లు తెల్పిరి: "ప్రజలు నమాజ్ సల్పకపోవడంలోని అతి పెద్ద కారణం, నమాజ్‌లో లభించే మాధుర్యం లభించిక పోవడం వలనే అనేకులు నమాజ్‌లు సల్పడంలో నిర్లక్ష్యం, అశ్రద్ధను కనబర్చడంను మనము చూస్తున్నాము. అదే విధముగా గ్రామాలలో, పట్టణాలలో ఇంకా అధిక నిర్లక్ష్యంను, అశ్రద్ధను కనబర్చుతుంటారు. కొన్ని చోట్ల వంద శాతం, మరికొన్ని చోట్ల 50 శాతం వరకు ప్రజలు నమాజ్ సల్పుటలో పూర్తి అశ్రద్ధను చూపుతారు. అలాంటప్పుడు తలెత్తు ప్రశ్న ఏమిటనగా, మరి వారికి ఆ మాధుర్యం ఎందుకు లభించడం లేదు. ఇప్పటి వరకు వారు ఆ మాధుర్యపు రుచిని ఎందుకు చూడలేదు. ఇతర ధర్మాలలో ఇలాంటి ఆదేశాలు ఎక్కడ లేవు. కొన్ని సందర్భాలలో మనము మన పనిలో నిమగ్నమై ఉంటాము, అక్కడ అజాన్ ఇచ్చువారు అజాన్ ఇస్తుంటారు. అలాంటప్పుడు అజాన్‌ను వినడానికి కూడ ఇష్టపడని వారు ఉంటారు. ఇలాంటి వారు కరుణించబడుటకు అర్హులు." మరల హుజూర్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: " ఇక్కడ చూసినచో ఇదే దృశ్యం కనిపించును. కొందరి దుకాణములు మస్జిద్ క్రిందనే ఉండును. అయినా కూడ వారు నమాజ్‌లకు రాలేకపోవుతుంటారు. అందుకే నేను మీకు తెల్పునది ఏమనగా ఏ విధముగానైతే నీవు మాకు వివిధ రకాల ఫలముల మాధుర్యంను మాకు రుచింపజేశావో అదే విధముగా నమాజ్‌ల మాధుర్యంను కూడ ఒక్కసారి రుచింపజేయుమని మీరు అల్లాహ్ తాలాతో పదే పదే దుఆ చేయగలరు. రుచి చూసినది గుర్తుండును. ఎవరైన ఏదేని ఒక అద్భుత దృశ్యమును కన్నులారా తిలకించినచో దానిని చాలా కాలం వరకు గుర్తుంచుకొందురు. అదే విధముగా ఏదేని చెడు రూపంను చూసినను అది గుర్తుకు వచ్చిన ప్రతీ సారి ఆ రూపమంతయు కన్నుల ముందు కదలాడును. ఒకవేళ ఎలాంటి అనుబంధము లేనిచో మనకు ఏమి గుర్తుకురాదు. అదే విధముగా నమాజ్ చేయని వారికి నమాజ్ ఒక కష్టం వలే కనిపించును. ఎందుకనగా వారు అనవసరముగా చలిలో తమ నిద్రను, స్వప్నాలను వీడి, వజూ చేసుకొని, నమాజ్ సల్పవలసి ఉండును. వాస్తవమేమనగా అతనికి అయిష్టత గలదు. అతడు దానిని అర్థం చేసుకోలేడు. నమాజ్‌లో ఉన్నటువంటి భక్తి, పారవశ్యపు మాధుర్యంల అవగాహనయే అతనికి తెలియదు. అలాంటప్పుడు నమాజ్‌లో ఆసక్తి ఎలా కల్గును. సాధరణముగా ఒక త్రాగుబోతుకు మధ్యం సేవించినప్పుడు మత్తు ఎక్కనిచో అతడు ఒకటి తరువాత మరొకటి చొప్పున త్రాగుతూనే ఉండును. చివరికి అతనికి మత్తు ఆవహిస్తుంది. వివేకవంతులు, విజ్ఞానులు ఈ ఉదాహరణ ద్వారా ప్రయోజనం పొందవచ్చును. అనగా వారు వారు నమాజ్‌ను క్రమం తప్పకుండ సల్పవలెను. అతనికి ఆ అద్భుత మాధుర్యం లభించు వరకు నమాజ్‌లు సల్పుతూనే ఉండాలి. ఏ విధముగానైతే ఒక త్రాగుబోతు మత్తు ఆవహించు వరకు త్రాగుతూ ఉండునో అదే విధముగా నమాజ్‌లో కూడ భక్తి పారవశ్యం లభించువరకు అన్ని రకాల శక్తి, సామార్థ్యములను కూడగట్టుకొని అలసిపోకుండా నమాజ్‌లు సల్పుతూనే ఉండాలి. చివరికి ఆ త్రాగుబోతు ప్రయత్నించినట్లుగా మానవుడు స్వచ్ఛతతో, ఉత్సాహంతో ఏకాగ్రతతో ఆర్ద్రరూపంలో దుఆలు చేసినచో నమాజ్‌లోని భక్తి పారవశ్యంలు అతనికి తప్పకుండా లభించునని నేను మీకు నిశ్చయముగా తెల్పుచున్నాను. అదే విధముగా నమాజ్ సల్పునప్పుడు ఈ విషయాలను కూడ తప్పక గుర్తుంచుకోవాలి. అదేమనగా **ఇన్నల్ హసనాతి యుజ్ హిబ్న స్సయ్యిఆతి** (హూద్: 115) అనగా సత్కార్యములు లేదా నమాజ్ దుష్కర్యముల నుండి రక్షించును. (అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను) ఈ ఉపకారములను, మాధుర్యంను హృదయంలో పెట్టుకొని సత్యవంతులు, ఉపకారులకు లభించిన నమాజ్ తమకు లభింపజేయుమని దుఆ చేయవలెను. **ఇన్నల్ హసనాతి యుజ్ హిబ్న స్సయ్యిఆతి** (హూద్: 115) నమాజ్ దుష్కర్మలు, పాపముల నుండి రక్షించునని మరో చోట తెలిపెను. కొందరు నమాజులు చదువుతారు కాని పాపములకు పాల్పడుచున్నట్లు మనము చూస్తున్నాము. దీనికి సమాధానమేమనగా వారు సంపూర్ణ శ్రద్ధ, వినమ్రతతో నమాజ్ చదువరు.

ప్రొ|| ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN® TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

ఆచారము అలవాటుగా మాత్రమే వారు నమాజ్ చదువుతారు. వారి ఆత్మ మరణించినది. సత్యమైన స్ఫూర్తితో చదివిన నమాజ్ దుష్టత్వముల నుండి నివారించును. అల్లాహ్ తాలా వారి నమాజ్‌లకు ఉపకారపు నమాజ్‌లని నామకరణం చేయలేదు. ఇక్కడ హసనాత్ అనే పదమును ఉచ్చరిండం జరిగింది. అంతేగాని స్వలాత్ అనే పదమును భావరీత్య ఒకటే అయినను ఉచ్చరించలేదు. ఇందుకు గల కారణం నమాజ్ ప్రాముఖ్యత, దాని అంద. చందాల వైపు సూచించుతూ నమాజ్ చెడుల నుండి కాపాడుతుందని తెలుపడమైనది. అంతేగాకా నమాజ్ తనలో ఒక స్వచ్ఛతను కల్గి ఉంటుంది. అనుగ్రహపు ప్రభావములు కూడ ఉండును. అలాంటి నమాజ్ తప్పకుండా చెడుల నుండి కాపాడుతుంది. నమాజ్ కేవలం కూర్చోడం, నిలబడడం కాదు. నమాజ్ యొక్క ఆంతర్యం, భావం దుఆ అని గ్రహించాలి. అది తనలో ఒక మాధుర్యమును, అభిరుచిని కల్గి ఉండును."

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 162-164, ప్రచురణ ఇంగ్లాండ్, ఏడిషన్ 1985)

నమాజ్ భాగములు అనగా నిలబడుట, మోకరిల్లుట, సాష్టాంగము చేయుట, కూర్చొనుట వంటి స్థితులన్ని ఈ ఉద్దేశము, ఈ స్ఫూర్తిని పొందుటకే పెట్టబడినవి.

వారిట్లనిరి: "నమాజ్ భాగములు వాస్తవానికి ఆధ్యాత్మిక ఆసనాలు. మానవుడు దేవుని ఎదుట నిలబడవలసి వచ్చును. నిలబడుట కూడ మర్యాదలో భాగమే. మోకరిల్లుట అనేది రెండవ స్థితి. ఇది సన్నద్ధత అనబడును. అనగా ఆదేశము విని ఆచరించుటకు సిద్ధముగా ఉన్నామని ఎంతగా మెడలు వంచలెనో తెల్పు స్థానము ఇది. సాష్టాంగము సంపూర్ణ మర్యాదలలో భాగమే. సంపూర్ణ గౌరవముతో దేవుని ముందు హాజరగుటనే సాష్టాంగము అందురు. గుర్తు చేయించుటకు అల్లాహ్ తఆలా ఈ పద్ధతులను నియమించెను. శరీరమునకు అంతరంగికముగా భాగ్యము కలిగించుటకు వీటిని నియమించెను. కేవలం అనుకరిస్తూ బాహ్యముగా చేతులు కట్టుకొని, మోకరిల్లినచో, సాష్టాంగములు చేసినచో, కూర్చున్నచో, ఆసనాలు చేసినచో అనుసరించినట్లు అగును. ఒక భారముగా భావించి ముగించ దలచినచో దీనితో ఎలాంటి ఆనందము, మధురత్వము లభించునో మీరే చెప్పగలరు. ఆనందము లభించనంత వరకు దాని వాస్తవికత ఎలా తెలియును ?. ఇది కేవలం ఆత్మ విధేయతను ప్రదర్శిస్తూ, భక్తి శ్రద్ధలతో దైవాస్థానంలో మోకరిల్లినప్పుడే సాధ్యమగును. ఆ స్థితిలో నాలుక ఉచ్చరించునదే ఆత్మ కూడ ఉచ్చరించును. అప్పుడే ఒక ఆనందము, తేజస్సు, మనశ్శాంతి చేకూరును. నేను ఈ విషయమును మిక్కిలి విపులీకరించి వ్రాయదలిచాను. మానవుడు ఎన్ని దశలను దాటి మానవ ఆకృతిని దాల్చునో, అనగా ఇంద్రియ దశ కన్న ముందు దశల భాగాలు, వాటి ఏకీకరణ, వాటి విశదీకరణ, వాటి ఫలదీకరణల స్థాయి నుండి ఇంద్రియ దశకు చేరుకొని, ఆ తరువాత మరి కొన్ని దశలు పూర్తి చేసుకొని రూపం దాల్చు స్థాయి వరకు, ఆ తరువాత బాల్యం, యవ్వనం, వృధాప్యం మొత్తానికి వివిధ సమయాలలో పరి పరి దశలను పూర్తి చేసుకోవడంలో కూడ దేవుని సంరక్షణ హస్తము వెన్నంటి గలదు. ఈ పూర్తి ప్రక్రియను తన దృష్టిలో ఉంచుకున్నప్పుడే మానవుడు దేవుని సంరక్షణ తత్వమునకు భిన్నముగా తనలో భక్తి భావములను పెంపొందించుకొనును." (అనగా మానవుడు నేను పుట్టాను?, ఎన్ని దశలను దాటినాను?, ఏవిధముగా పెద్దవాడిని అయ్యాను?, ఏ విధముగా అల్లాహ్ తాలా నా సంరక్షణ బాధ్యతలను చేపట్టెను? అన్ని క్షుణ్ణముగా ఆలోచించినప్పుడే అతనిలో దైవారాధన యొక్క అవగాహణ మరియు దైవ భక్తుడిగా తీర్చుదిద్దుకొను ఆలోచనలు అతనిలో కలుగును.) మరల ఇట్లనిరి: " మొత్తానికి నమాజ్‌లో ఆనందము, మాధుర్యము ఈ రెండు కేవలం భగవంతునికి, భక్తునికి ఒక అనుసంధానము ఏర్పడినప్పుడే కల్గుతాయి. ఎప్పటి వరకైతే దేవుని వైభవమునకు తగినట్లుగా తనను తాను శూన్యమని భావించనంత వరకు అతని శుభము, నీడ మానవునిపై పడదు. ఇలా జరిగినచో గొప్ప ఆనందము కలుగును. ఇంతకు మించిన మరొక ఆనందము ఉండదు. ఈ స్థితిలోనే మానవుని ఆత్మ దీన స్థితికి చేరుకుంటుంది. ఆ తరువాత ఒక చెలిమ వలె దేవుని వైపు పరుగిడుతుంది. ఆ స్థితిలో అల్లాహ్‌ను కాకుండా మిగిత వారందరిని వదిలివేస్తుంది. అప్పుడు దేవుని అభిమానం అతనిపై పడుతుంది. ఆ కలయిక సమయంలో అనగా భగవంతుని అభిమానపు ఉత్సాహం పై నుండి భక్తుని అభిమానపు ఉత్సాహం నేల నుండి వచ్చి పరస్పరం కలసుకున్నచో ఒక అద్భుత అనుభూతి ఏర్పడుతుంది. దాని పేరు స్వలాత్. కావున ఈ స్వలాత్‌యే సయ్యిఆత్‌ను కాల్చి బూడిద చేయును. వాటి స్థానంలో ఒక తెజస్సును పుట్టించును. ఆ తేజస్సుయే ఒక బాటసారికి దారిలో ఎదురయ్యే ఆపదల నుండి, కష్టాల నుండి కాపాడుటకు ఒక దీపం వలే సహకరించును. అన్ని రకాల చెత్త, చెదారములు, మట్టి దిబ్బలు, రాల్లు రప్పలు, గుంతలు, ఎత్తు పల్లాల నుండి ఆ బాటసారిని హెచ్చరిస్తూ అతనిని కాపాడుతుంది. (ఈ స్థితిని గూర్చియే అల్లాహ్ తాలా **ఇన్నస్వలాత తన్‌హా అనిల్ ఫలషాఇ వల్ మునకరి** ( అన్‌కబూత్ :46) అని పేర్కొనెను. అనగా నమాజ్ చెడుల నుండి పాపముల నుండి రక్షించును. తప్పుడు పనుల నుండి కాపాడును. ఆ సమయంలో అతని హృదయంలో ఒక దీపం వెలుగునిచ్చును.) ఈ స్థాయి సంపూర్ణమైన విధేయత, సంపూర్ణమైన దీన స్థితి, పరిపూర్ణమైన వినయం వలనే సాధ్యమగును. అలాంటి వారికి పాపపు ఆలోచనలు ఎందుకు వచ్చును. వారిలో అవిధేయపు ఆలోచనలు ఏ మాత్రం ఉద్భవించవు. దుష్కర్మల వైపు వారి దృష్టి కేంద్రీకృతం కాదు. మొత్తానికి వారికి ఎంతో ఆనందము, ఎంతో మాధుర్యం లభించును. వాటిని ఏ


Fazal Homeo Clinic

Dr.K.Mahboob Saheb Cell: 9849243948

M.Sc.D.H.Sc,L.L.B.

CONSULTANT HOMEOPATH

Cpecialist in the Treatment of Chronic Diseases,

Kidney Stones, Fits, Mental Diseases.

20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

"అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

విధముగా వెల్లడించలేము.”

(మల్ఫూజాత్, సంపుటి 1, పుటి 164-166, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

మరల వారు ఒక పౌరుషం గల విశ్వాసి ఎల్లవేళలా అల్లాహ్ ముందే మోకరిల్ల వలెనని, మోకరిల్లునని, ఎలాంటి పరిస్థితులలోనైనా అల్లాహ్ తాలాను కాకుండా మరేవరి వైపు దృష్టి కేంద్రికరించడని తెల్పుచూ వారిట్లనిరి:


“ గుర్తుంచుకోవలసిన మరొక విషయం ఏమిటనగా, అసలైన నమాజ్ కేవలం దుఆల ద్వారనే లభిస్తుంది. అన్యారాధులను ఆర్జించడం ఒక పౌరుషం గల విశ్వాసికి ఏ మాత్రం తగదు. ఎందుకనగా ఆర్జించుటకు అర్హుడు కేవలం అల్లాహ్ ఒక్కడే. మానవుడు భయభ్రాంతుడై అల్లాహ్‌ను ఆర్జించనంత వరకు, అతనిని ప్రశ్నించనంత వరకు వాస్తవానికి అతడు ఒక స్వచ్ఛమైన ముస్లింగా, స్వచ్ఛమైన విశ్వాసిగా పరిగణించబడుటకు అర్హుడు కాదని గ్రహించుము. మానవుని అంతర్గత, బహిర్గత శక్తి సామర్థ్యములన్నియు కేవలం అతని ఆస్థానంలో మోకరిల్లుటయే ఇస్లాం వాస్తవికత. ఒక పెద్ద ఇంజన్ అనేక చిన్న చిన్న డబ్బాలను నడిపించినట్లుగా, మానవుడు కూడ తన ప్రతి పనిని పెద్ద ఇంజన్ అనబడే ఆ అల్లాహ్‌కు అనుసంధానం చేసి నడిపించనంత వరకు అతడు దేవుని దైవత్వంను ఏవిధముగా విశ్వసించగలడు. ఆపై తనకు తాను **ఇన్ని వజ్జఅతు వజ్‌హియా లిల్లజి ఫతర స్సమావాతి వల్ అర్జ** (అల్ అనామ్ :80) కు అనుగుణముగా ఎలా మార్చుకోగలడు?. అనగా అతడు నోటితో ఉచ్చరించినట్లుగానే అతని దృష్టి, ఏకాగ్రత అంతయు అల్లాహ్ వైపు మరల వలెను. అప్పుడే అతనిని నిస్సంకోచముగా ముస్లిం అందురు. అతడు విశ్వాసి, విధేయుడు అనబడును. కాని ఒక వ్యక్తి అల్లాహ్ తాలాను కాదని ఇతరులను యాచిస్తూ, ఇచట కూడ మోకరిల్లినచో నిజముగా అతనిని మించిన దుర దృష్టవంతుడు, దౌర్భాగ్యుడు మరొకరు ఉండరు. చివరికి ఒకరోజు అతడు కూడ ఆ మాత్రం నామ మాత్రముగా, నోటి మాటలతో కూడ అల్లాహ్‌ను స్మరించుకొను అవకాశం అతనికి లభించదు. నమాజ్ పట్ల అశ్రద్ధను చూపడం, నమాజ్‌ను సలుపకుండా ఉండుటకు కూడ ఇదొక కారణం. ఎందుకనగా మానవుడు అన్యారాధుల వైపు మ్రొగ్గినప్పుడు అతని హృదయం, అతని ఆత్మ శక్తి సామర్థ్యము లన్నియు వృక్షం వలే అన్యారాధుల వైపు వంగిపోవును. అల్లాహ్ తాలా వైపు ఒక కఠినత్వం, నిర్బంధము పుట్టి అతని హృదయంఒక గట్టి బండరాయి వలె మారును. వాటిని కొమ్మలనబడును. అవి మరొక వైపు మరల లేవు. ఆ విధముగా రోజు రోజుకు అతని హృదయం అల్లాహ్ వైపు నుండి దూరముగా వెళు ్లను. మానవుడు అల్లాహ్‌ను వీడి అన్యారాధులను యాచించు ఈ స్థితి హృదయంలో భయాందోళనలను, కంపణలను సృష్టించు స్థితి. అందుకే నమాజ్‌ను క్రమం తప్పకుండా, బాధ్యతతో సలుపవలెను. ముందుగా ఒక ఆచరమువలె ప్రారంభించినను, తమ దృష్టిని మాత్రం అల్లాహ్ వైపు కేంద్రీకరించుటకు ప్రయత్నించవలెను. ఆ తరువాత నెమ్మది నెమ్మదిగా అన్ని రకాల అన్యారాధనలను మానవుడు వీడి ఒక తేజస్సును పొంది నమాజ్‌లో ఆనందమును, మాధుర్యంను పొందుటకు అర్హుడగు సమయం కూడ వచ్చును. మరల నేను ఈ విషయంను ఖచ్చిముగా తెల్పుచున్నాను. అన్యారాధుల వైపు మ్రొగ్గుచూపు వారిని దూషించుటకు నాకు పదాలే దొరకడం లేదు. వీరు ప్రజల వద్దకు వెళ్ళి ముడుపులు, మ్రొక్కుబడులు చెల్లించుకుంటారు. వారి ఇట్టి చర్య అల్లాహ్‌ను రెచ్చగొట్టునట్లు చేయును. ఎందుకనగా అతడు ప్రజలకు నమాజ్ సల్పినవాడగును. అందుకే అతడు అట్టి వ్యక్తి నుండి దూరముగా వెళ్ళి అతనిని కూడ దూరముగా విసిరి వేయును. నేను సాధరణ భాషలో ఈ విషయమును మీకు తెలియపర్చెదను. వాస్తవానికి నేను తెల్పునట్లుగా ఆ విషయం లేకున్నను, విను వారికి త్వరగా అర్థం అవుతుంది. ఒక పౌరుషం గల వ్యక్తి ఏనాడు కూడ తన భార్య ఇతరులతో అక్రమ సంబంధమును పెట్టుకొనుటను సహించడు. అలాంటి భార్యను హతమార్చలని పౌరుషం గల ప్రతి భర్త భావిస్తాడు. కొన్ని సందర్భాలలో ఇలాంటి ఘటనలు కూడ చోటు చేసుకుంటాయి. ఇలాంటి రోషం, పౌరుషం కూడ దైవానికి ఉంటుంది. ఇతరులను దైవంగా భావించుటను, ఇతరులను యాచించుటను అతడు ఏ మాత్రం సహించడు. అందుకే భాగా గుర్తుంచుకొనుము! అన్యారాధుల వైపు మ్రొగ్గు చూపడం అనగా తనను తాను దేవుని నుండి తెగ తెంపులు చేసుకోవడం అని అర్థం. నమాజ్, దైవారాధన ఏ నామముతోనైను పిలుచుకొనుము, వాస్తవానికి దైవారాధనకు ఆచరణ రూపమే నమాజ్. అతనిలో వినయ విధేయతలతో కూడిన ఆత్మ, మృదు హృదయం లేనిచో అతనికి అన్ని అశుభాలే ఎదురవును.”

( మల్ఫూజాత్ సంపుటి 1, పుట 166-168, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

కొన్ని సమయాలలో నమాజ్‌లో అనేక రకాల ఆలోచనలు, అపోహాలు వస్తుంటాయి. కావున నమాజ్‌లో ఆలోచనలు ఉద్భవించుటకు గల కారణాలు తెల్పుచూ వారిట్లనిరి: “ అల్లాహ్ పట్ల పూర్తి ప్రేమానుబంధాలు లేని వారికే నమాజ్‌లో వివిధ రకాల అపోహాలు వస్తుంటాయి. ఒక్కసారి ఆలోచించండి, ఒక ఖైదిని న్యాయమూర్తి ముందు నిలబెట్టినప్పుడు అతనిలో పరి పరి విధాల ఆలోచనలు వచ్చునా?. ఏనాడు రావు. అతడు పూర్తిగా న్యాయమూర్తి వైపు శ్రద్ధను కనబర్చును. పైగా న్యాయమూర్తి తనకు ఏలాంటి తీర్పును ఇచ్చునో అని ఎదురు చూస్తూ ఉంటాడు. ఆ సమయంలో అతడు తాను ఏ స్థితిలో ఉన్నాను అని కూడ ఆలోచించడు. ఆ విధముగానే మానవుడు పూర్తి స్వచ్ఛతతో దేవుని ముందు నిలబడి, సహృదయంతో అతని ఆస్థానంలో పడిపోయినచో అపోహాలు కల్గించుటకు షైతాన్‌కు సహసం ఎక్కడి నుండి వచ్చును?.

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 90-91, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

నమాజ్‌ను ఎందుకు రక్షించుకోవాలి?. నమాజ్ ఎందుకు చదవాలి?. అల్లాహ్ తఆలాకు మన నమాజ్‌లు అవసరమా? చాలా మందికి ఇటువంటి ప్రశ్నలు కలుగును. ఇవి నాస్తిక ప్రభావము వలన కలుగును. దేవునికి మన నమాజ్‌ల అవసరం ఏమాత్రం లేదు. అతనికి ఎవరి అసవరం లేదు. దేవుని అవసరం మానవునికే గలదను విషయమును వివరిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: “ మన నమాజ్‌ల






అవసరం దేవుని ఉన్నదనే ఉద్దేశంతో నమాజ్‌లు సల్పకూడదు. అతనికి మన నమాజ్‌ల అవసరం ఏ మాత్రం లేదు. వాస్తవానికి అతడు అద్వితీయుడు. అతనికి ఎవరి అవసరం లేదు. మానవునికే అతని అవసరం గలదు. ఒక రహస్యమేమనగా మానవుడు తన మేలును కోరుకొనును. అందుకే అతడు దేవునితో సహాయము ఆశించును. దేవునితో మానవునికి సంబంధము ఏర్పడుటయే నిజమైన శుభమని అతనికి తెలుసు. ఇటువంటి వ్యక్తికి ప్రపంచమంతయు శత్రువైనా, అతన్ని నాశనము చేయదలచినా అతన్ని ఏమియును చేయలేదు. ఇటువంటి వ్యక్తి కొరకు లక్షలు, కోట్ల మందిని అల్లాహ్ తఆలా నాశనము చేయవలసి వచ్చినను చేయును. ఆ ఒక్కని కొరకు లక్షలాది మందిని హతమార్చును."

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 66, ప్రచురణ ఇంగ్లాండ్, ఎడిషన్ 1985)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విధముగా సఫలీకృతులు అయ్యేవారు?. అను విషయంను తెల్పుచూ వారిట్లు తెల్పిరి: "హృదయాలను జయించుటకు స్వచ్ఛత అనే ఖడ్గంను మించిన మరొక ఆయుధం లేదు. ఇలాంటి ఆయుధంతోనే వారు ప్రపంచమును జయించారు. కేవలం నోటి మాటలతో ఏదియు సాధ్యం కాదు. నేడు నోదిటిపై తెజస్సు, ఆధ్యాత్మికత, విజ్ఞానం ఏమియు కనిపించడం లేవు. దేవుడు దౌర్జన్యుడు కాదు. వాస్తవము ఏమనగా వారి హృదయాలలోనే స్వచ్ఛత లేదు. కేవలం ఆచారము, కట్టుబాట్ల పేరుతో చేయు బహిరంగ కార్యముల వలన కూడ ఎలాంటి ప్రయోజనం చేకూరదు. నా సంభాషణల ద్వారా నేను నమాజ్‌ను కించపరుస్తున్నాని ఎవరు భావించకండి. పవిత్ర ఖుర్ఆన్‌లో పేర్కొనబడినటు వంటి నమాజ్ అసలైన నమాజ్, అది ఉన్నత స్థాయికి చేర్చుతుంది. ఫాతిహా ఆధ్యాయపు భావం ఏమిటని ఒక్కసారి నేడు నమాజ్ చేయువారిని ప్రశ్నించండి. 50 సంవత్సరాల నుండి నమాజ్ సల్పువారు మీకు కనిపించెదరు, కాని వారికి నమాజ్ అర్థం, దాని వాస్తవికతను గూర్చి ఏ మాత్రం తెలియదు. వాస్తవానికి ప్రపంచ విద్యలన్నియు ఆ విద్యల ముందు నిష్ప్రయోజనమే. అయినా కూడ ప్రాపంచిక విద్య కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విరివిగా ప్రయత్నిస్తారు. కాని నమాజ్‌ను మాత్రం కేవలం జంతర్ మంతర్ లాగ చదివి వెళ్ళిపోతుంటారు. నమాజ్‌లో తమ మాతృభాషలో దుఆ చేయకూడదని నేను అడ్డు చెప్పడం లేదు. మీరు ఉర్దులో గాని, పంజాబిలోగాని, ఆంగ్లంలో గాని మీకు వచ్చిన ఏ భాషలోనైన మీరు దుఆలు చేయండి. కాని దేవుని వాక్యములను మాత్రం దైవ భాషలోనే పఠించుము. ఈ విషయంలో ఎలాంటి తప్పుడు పనులు చేయకు. దానిని అదే విధముగా పఠించుము, కాని దాని భావమును అర్థం చేసుకొనుటకు ప్రయత్నించుము. అదే విధముగా నిర్దేశిత దుఆలను కూడ ఆ భాషలోనే పఠించుము. పవిత్ర ఖుర్ఆన్ మరియు నిర్దేశిత దుఆల తరువాత నీవు నీ మాతృభాసలో నీకు కావలసినది కోరుకొనుము. అతడు అన్ని భాషలను ఆలకించును, అన్ని భాషలను అర్థం చేసుకోగలడు, అన్ని భాషల దుఆలను ఆమోదించును. ఒకవేళ నీవు నీ నమాజ్‌ను భక్తిపరమైనదిగా తీర్చిదిద్దుకో దలచినచో మీ మాతృభాషలో కొన్ని దుఆలను తప్పకుండా యాచించవలెను. కాని అనేకులు నమాజ్‌లను నిలబడడం, మోకరిల్లడంతోనే ముగించి వేసెదరు. ఆ తరువాత దుఆ చేయుటకు తీరికగా కూర్చుందురు. వారి దృష్టిలో నమాజ్ ఒక భారమైన కప్పంగా కనిపించును. ఒకవేళ వారు స్వచ్ఛతను చూపదలచినచో నమాజ్ తరువాతనే చూపెదరు. కాని నమాజ్‌యే ఒక దుఆ అనే విషయమును వీరు గ్రహించరు. ఈ దుఆలు ఎంతో వినయ విధేయతలతో, స్వచ్ఛతతో, భక్తి శ్రద్ధలతో చేయబడుతాయి. పెద్ద పెద్ద కార్యముల తాళంచెవి దుఆ మాత్రమే. దేవుని శుభముల ద్వారము తెరుచుకొను మొదటి దశ కూడ ఈ దుఆయే. నమాజ్‌ను కేవలం అలవాటుగా, ఆచారముగా సలుపడం ప్రయోజనకరం కాదు. అలా నమాజ్ సల్పేవారిపై అల్లాహ్ తాలా స్వయముగా వారు నాశనమగు గాకా! అని శపించెను. వారి నమాజ్ స్వీకరించబడదు. అల్లాహ్ తాలా స్వయముగా **వైలుల్ లిల్ ముసల్లీన్** అని శపించెను. ఈ శాపం నమాజ్ యొక్క అర్థం, భావం తెలియకుండా నమాజ్ సల్పేవారికి వర్తించును. అనుచరులకు అరబి భాష వచ్చేది, కావున వారు భావంను అర్థం చేసుకుంటు ఎంతో మాధుర్యంను ఆస్వాదిస్తూ నమాజ్ సల్పేవారు. మీరు కూడ తమ నమాజ్‌లలో అట్టి మాధుర్యాన్ని ఆస్వాదించుటకు ప్రయత్నించవలెను. కాని వారు మాత్రం నా ఈ ఉపదేశాన్ని మరొక ప్రవక్త అవతరించాడని, పూర్వపు నమాజ్ విధానాన్ని రద్దుచేసినాడని భావించసాగిరి. నేను తెల్పిన విషయంలో దేవునికి ఎలాంటి ప్రయోజనం లేదు. ఇందులో కేవలం మానవునికే ప్రయోజనం గలదు. అతనికి దేవుని సాన్నిహిత్యం లభిస్తుంది. అప్పీలు చేసుకొను, ఆర్జించుకొను అవకాశం లభిస్తుంది. ఫలితముగా అతడు అనేక రకాల సమస్యల నుండి కాపాడబడుతాడు. కొందరి రాత్రిం భవళ్ళు గడిచిపోతుంటాయి కాని వారికి వారి దేవుడు ఒకడు ఉన్నాడు అనే ఆలోచనయే కలుగదు, ఇలాంటి వారిని చూసినచో నాకు ఆశ్చర్యం వేస్తుంది. అలాంటి వ్యక్తులు నేడు నాశనం కావడమే గాకుండా రాభోవు రోజు కూడ నాశనమగుదురని తప్పక గుర్తుంచుకోగలరు. నేను ముఖ్యమైన ఉపదేశమును చేస్తున్నాను, ప్రజలు ఆలకించి ఆచరించినచో ఎంత భాగుండును. వయస్సు పైబడుతుంది, కావున నిర్లక్ష్యంను వీడుము. భక్తిని ఎంచుకొనుము. ఒంటరిగా ప్రార్థనలు చేస్తూ ఓ అల్లాహ్! మా విశ్వాసాన్ని కాపాడుము, మా పట్ల అనుగ్రహంను చూపుము, మా పట్ల సంతోషంను వ్యక్తపర్చుము అని దేవున్ని ప్రార్థించుము."

( మల్ఫూజాత్ సంపుటి 10, పుట 411-413)

నమాజ్ వాస్తవమును తెల్పుచూ మరొక సందర్భమున ఇట్లు ఉపదేశించిరి: " **వల్లజీన జాహదు ఫీనా ల నహదియ్యన్నహుం సుబులనా** (అన్ కభూత్ :70) పూర్తి స్థాయిలో అతని మార్గంలో ముందుకు వెళుటకు ప్రయత్నించుము, చివరికి నీ లక్ష్యయమును నీవు చేరుకుందువు. అల్లాహ్ తాలా ఎవరి పట్ల లోభితనం చూపించడు. చివరికి ముసల్మానులలో ఖుత్బులు, అబ్దాలుల్, గౌస్ వంటి వారు కూడ గడిచారు. ఇప్పటికి అతని కరుణ ద్వారము మూయబడలేదు. నిర్మలమైన హృదయును కల్పించుకొనుము. నమాజులను శ్రద్ధతో చదువుము. దుఆలు చేయుచుండుము. మా బోధనను పాటించుచుండుము. మేము కూడ దుఆ చేయుదుము. మరల గుర్తుంచుకొను విషయమేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచర వర్గీయులు చూపిన మార్గమునే మేము బోధించు మార్గము. నేటి కాలంలో ఫకీరులు ఎన్నో రకాల దురాచారములకు దారులు తీసారు. ఈ చిల్లాలు, వజాయిఫ్‌ల విధానం మాకు నచ్చదు. స్వచ్ఛమైన ఇస్లాం మార్గం పవిత్ర ఖుర్ఆన్‌ను పఠించడం వలన, అందులో బోధించినట్లుగా ఆచరించి చూపడం వలన, శ్రద్ధతో నమాజ్‌లు చదవడం వలన, భక్తితో దుఆలు చేయడం వలన దేవుని సాన్నిహిత్యం లభిస్తుంది. కావున కేవలం నమాజ్ ఒక్కటే మానవున్ని ఉన్నత స్థాయికి చేర్చుతుంది. ఇది ఉన్నచో అన్ని ఉన్నట్లే."

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 107 ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

ఉన్నత శిఖరానికి చేర్చు నమాజ్ ఏ విధముగా ఉండుననగా, దేవుని సన్నిధిలో నిలబడిన వారి హృదయాలను కరుగదీస్తుంది.

మరల వారు ఫర్జ్ నమాజ్‌లతో పాటు నమాజ్ తహజ్జుద్ పట్ల కూడ శ్రద్ధ చూపించిరి. ప్రత్యేకించి అన్సారులు నమాజ్ తహజ్జుద్‌ను సల్పడం అలవర్చు కోవాలని సూచించిరి. మరల ఇట్లనిరి: ఈ జీవితమంతయు

కేవలం ప్రాపంచిక లక్ష్యయాలకే ఖర్చు చేసినచో పరలోక జీవితం కోసం ఏమి సాధించినట్లు?. అందుకే నమాజ్ తహజ్జుద్ వేళకు మేల్కొని ఉత్సాహంతో, శ్రద్ధతో తహజ్జుద్ నమాజ్ సల్పుము. సాధారణముగా వ్యాపార వ్యవహారాల వలన మధ్య నమాజ్‌లలో అశ్రద్ధ ఏర్పడుతుంది. సిరిసంపథలను ఇచ్చువాడు అల్లాహ్ తాలాయే. నమాజ్‌ను వాటి సమాయానుకూలముగా సల్పవలెను. జోహర్ మరియు అసర్ నమాజ్‌లు అప్పుడప్పుడు కలిపి చదువవచ్చును. వృద్ధులు కూడ ఉంటారని అల్లాహ్ తాలాకు తెలుసు. అందుకే ఇలాంటి అవకాశమును కల్పించెను. కాని ఈ అవకాశం మూడు నమాజ్‌లను ఏకం చేయుటకు అనుమతించదు. అధికారుని కోపానికి గురి అయినచో ఉద్యోగులు శిక్షించబడుదురు. అలాంటప్పుడు అల్లాహ్ తాలా కోసం కష్టాలను ఎదుర్కొన్నచో ఎంత భాగుండును.”

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 6, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

మరల ఇట్లనిరి: అల్లాహ్ తాలా మనపై చూపిన కరుణా ప్రపూర్ణ మార్గమిది. మనము ఎలాంటి కష్టమును అనుభవించకున్నను తన వరకు చేరుకొను సులభమైన, సరళమైన మార్గమును తన ప్రవక్త ద్వారా మనకు చూపించెను. నేను మీకు చూపిన ఈ మార్గమును గూర్చి ధార్మిక విద్యావంతులు కూడ తెలుసుకోలేక పోయారు. కావున దేవుని ఈ అనుగ్రహమునకు కృతజ్ఞతలు తెల్పుము. కృతజ్ఞత తెల్పుటకు సరైన విధానం ఏమిటనగా, ధార్మిక సిద్ధాంతాల తరువాత చేయవలసిన సత్కార్యములను సహృదయంతో ఆచరించుము. తమ సత్కార్యములతో సహాయంను ఆర్జిస్తూ ధార్మిక సిద్ధాంతాలపై స్థిరముగా ఉండుటకు అవకాశంను కల్పించుమని, సత్కార్యములను కొనసాగించు భాగ్యము కల్పించుమని దుఆలు చేయుము. ఆరాధన సిద్ధాంతాలలో నమాజ్‌లు, ఉపవాస దీక్షలు జకాత్ వంటి అంశాలు వచ్చును. కావున నమాజ్ ప్రపంచములోకి వచ్చినదని భావించుము. అంతేగాని ప్రపంచము నుండి వచ్చినదని భావించకుము. అందుకే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం **కుర్రతుల్ అయిని ఫి స్వలాత్** అని పెర్కొనిరి.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 149-150. ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

స్వచ్ఛమైన దైవారాధన ఏవిధముగా లభిస్తుంది అనే విసయమును గూర్చి తెల్పుచూ మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: “ కోరికలన్నింటిని తీర్చు వాడు, జబ్బులన్నింటిని స్వస్థత పర్చువాడు కేవలం ఒక్కడే అనగా లా ఇలాహ్ ఇల్లల్లాహ్ అని నమ్మినప్పుడే దైవారాధన నెరవేరుతుంది. సూఫీలు ఇందులోని ఇలా అనే పదానికి ప్రియమైన వాడు, లక్ష్య కారకుడు, ఆరాధకుడు అని అర్థాలు తీశారు. వాస్తవానికి ఇది కూడ సత్యమే. మానవుడు పూర్తి స్థాయిలో దైవారాధనలో నిమగ్నం కానంత వరకు అతనిలో ఇస్లాం పట్ల ప్రేమాభిమానాలు, గౌరవ మర్యాధలు కలుగవు. మరల నేను అసలు విషయం వైపు మరలుచు తెల్పునదేమనగా అలాంటి వారికి నమాజ్ యొక్క మాధుర్యము లభించదు. చెడు ఆలోచనలు, పాపపు కృత్యాలను వీడనంత వరకు ఇది సాధ్యం కాదు. గర్వం, పొగరును వీడి విధేయత, వినయంను అలవర్చుకోనంత వరకు దేవుని నిజమైన భక్తుడు అనబడలేడు. సంపూర్ణ దైవారాధనను నేర్పించు ఉపాధ్యయుడు, ఉత్తమమైన మార్గం కేవలం నమాజ్ ఒక్కటే. నేను మీకు మరల తెల్పునదేమనగా ఒకవేళ మీరు అల్లాహ్ తాలాతో స్వచ్ఛమైన అనుబంధమును, బాంధవ్యాన్ని ఏర్పర్చుకోదలచినచో నమాజ్‌ను అలవర్చుకొనుము. ఎంతగా అలవర్చుకోవలెననగా మీ శరీరం, మీ నాలుకలతో పాటు మీ హృదయాలు మీ ఆత్మల భావాలన్ని ఒక్కటే కావలెను. ”

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 169-170)

మనమందరము నిజమైన రీతిలో ఏకేశ్వరవాదమును స్థాపించువారమగుదుము గాక! తమ నమాజులను రక్షించు వారమగుదుము గాక! ఆనందముతో కూడిన నమాజులు చేయువారమగుదుము గాక! దైవేతరులను ఆరాధకులుగా చేసే బదులు మనము సదా అల్లాహ్ తఆలాను నిజమైన ఆరాధకునిగా చేసుకొనువారమగుదుము గాక! (ఆమీన్)

అన్సారుల్లాహ్ ఇజ్తిమా నిర్వహించు ప్రాంతములో మఘ్రిబ్ మరియు ఇషా నమాజ్‌లు సల్పుటకు తగిన అవకాశం లేదని నాకు తెలిసినది. ఎందుకనగా సాయంత్రం ఒక నిర్దేశిత సమయంలో ఆ ప్రాంతమును వీడవలసి ఉంటుంది. బహుశా ప్రాంగణము ఖాళీ చేయవలసి ఉంటుంది. ఒకవేళ ఇదే నిజమైనచో నిర్వాహకులు అన్సారులను ఏ ప్రాంతానికి మార్చెదరో ఆ ప్రాంతములో సామూహిక నమాజ్‌కు తగిన ఏర్పాటు చేయవలెను. అంతేగాకా రాబోవు కాలంలో కూడ ఐదు పూటల నమాజ్‌లను సామూహికముగా సల్పుటకు అవకాశం ఉన్నచోటనే ఇకపై ఇజ్తిమాలను నిర్వహించునట్లుగా అన్సారుల్లా వారు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. మొత్తానికి అల్లాహ్ తాలా వారి ఇజ్తిమాను విజయవంతం చేయుగాకా!, మనందరిని అతని నిజమైన భక్తులుగా తీర్చి దిద్దును గాకా!. (ఆమీన్)

☆☆☆

### యుగ పురుషుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశము

కేవలం మాటల ద్వారనే కాకుండా ఆచరించి చూపగల వారి అవసరమే మాకు గలదు.......... ఇస్లాం ప్రచార నిమిత్తం ఇట్టి స్వభావం గల వారి పర్యటనలే శ్రేయస్కారం, కాని ఈ మార్గంలో తమ జీవితాలను అర్పించగల ఇట్టి యోగ్యులు ఎలా చేజిక్కగలరు, ఇస్లాంను వ్యాపింపజేయుట కొరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు కూడ సుదూర ప్రాంతాల పర్యటనలకు వెళ్ళేవారు, నేడు చైనా దేశంలో నున్న కోట్లాది ముసల్మానులను గమనించి నట్లయితే ఆ దేశంనకు కూడ ప్రవక్త గారి అనుచరులు చేరుకున్నట్లు తెలుస్తుంది.

నేడు కూడ ఆ విధముగానే ఇరవై లేదా ముప్పై మంది వివిధ సుదూర దేశాలకు వెళ్ళినట్లయితే ప్రపంచంలో ఇస్లాం ప్రచారంను అతి తొందరగా వ్యాపింప జేయగలము, కాని ఎప్పటి వరకయితే మా ఆశయంతో తృప్తి చెందు వ్యక్తులు తారసపడరో అప్పటి వరకు మేము వారికి పూర్తి అధికారములు ఇవ్వలేము, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు ఎంతటి శ్రమజీవులు, తృప్తి గల వారనగా కొన్ని సంధర్బాలలో కేవలం చెట్ల ఆకులనే భుజించి ఆకలి తీర్చుకొనేవారు......

కావునా జమాఅత్ సేవ దృక్పథంతో ఒకవేళ ఇట్టి ప్రావీణ్యం మరియు అర్హతలు గల వ్యక్తులు ముందుకు వచ్చి వారు కేవలం ఈ జమాఅత్‌ను గూర్చి ఇతరులకు తెలియ జేసిన కూడ చాలా లాభము చేకూరుతుందనే నమ్మకము ఏర్పడగలదు.

**(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 241-242)**

### 123వ జల్సా సాలాన ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 123వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **29, 30, 31 డిసెంబర్ 2017 ( శుక్ర, శని, ఆది వారాలు)** తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

**( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)**

(2వ పేజి తరువాత ) నూతన అధ్యాయమును లిఖించుచున్నారు. وَذَالِكَ فَضْلُ اللهِ فَالْحَمْدُ لِلّٰهِ عَلٰى ذَالِك.

పాఠకులారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అల్లాహ్ ఇస్లాం పునరుజ్జీవము కొరకు, ఇస్లాం వ్యాప్తికి, ఇస్లాం విజయమునకు పంపెను. ఇస్లాం మూలమును ప్రపంచములో మరల స్థాపించుటకు తమ సంస్థను పదే పదే ఇట్లు ఉపదేశించిరి. ఇందుకు జీవితాంకిత మైదానములో మనము గొప్ప గొప్ప త్యాగములు సమర్పించుటను ఇస్లాం విజయము మనతో కోరును. ఇస్లాం విజయ ఆసక్తికర దృశ్యమును మనముందుంచుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించిరి.

"సత్యము జయించును. గతములో వచ్చిన తాజాదనపు, కాంతివంతమైన రోజు ఇస్లాం కొరకు మరల వచ్చును. గతములో ఉదయించినట్లు ఆ సూర్యుడు సంపూర్ణముగా మరల ఉదయించును. కాని ఇప్పుడే కాదు. ప్రయత్నము, కష్టముతో మన కాలేయము రక్తసిక్తము కానిదే, దాని కొరకు సర్వ విశ్రాంతులను మనము పోగొట్టు కోనిదే, ఇస్లాం కొరకు సర్వ అవమానములను స్వీకరించనిదే ప్రత్యక్ష్యము కాకుండా ఆకాశము దానిని నిరోధించును. ఇస్లాం జీవించుటకు మనతో ఒక దానమును కోరుచున్నది. అదేమిటి ? ఈ మార్గములోనే మనము మరణించుట. ఈ మరణముపైనే ఇస్లాం జీవితము, ముస్లిముల జీవితము, అల్లాహ్ ఉనికి ప్రకాశము ఆధారపడి యున్నది. దీని పేరే మరో రకంగా ఇస్లాం అనబడును".

(ఫతహ్ ఇస్లాం - రూహానీ ఖజాయిన్ సంపుటి 3 పుట 10-11)

శ్రోతలారా! ఇస్లాం కొరకు జీవితమును అంకితము చేయు కోరిక, ఉత్సాహము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు యుండెను. జీవితమును అంకితము చేయుటలో అల్లాహ్ వారికి ప్రత్యేక ఉత్తేజము ప్రసాదించి యుండెను. దానిని వారిట్లు తెలిపిరి.

"స్వయాన నేను ఈ మార్గములో అనుభవము గలవాడిని. కేవలము అల్లాహ్ అనుగ్రహము, శుభముతో నేనీ అభిరుచి, సారస్యముతో ఎంతో ఆనందము పొందినాను. దైవ మార్గములో జీవితమును అంకితము చేయుటకు మరణించి మరల బ్రతికినచో, మరల మరణించి మరల బ్రతికినచో ప్రతి సారి నా ఉత్సాహము అభిరుచితో పెరుగుచూనే పోవును".

(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 370)

ఏదో ఒక రూపంలో జీవితమును అంకితము చేయు వ్యవస్థ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలము నుండే అహ్మదియ్యా సంస్థలో కొనసాగుచున్నది. ద్వితీయ ఖలీఫా హయాంలో ఇందులో ఒక క్రమ పద్ధతి ఏర్పడినది. ఈ పద్ధతిని నూతన వైభవముతో ఏర్పరచుచు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె రహ్మహుల్లాహ్ అన్హు తమ దూరదృష్టితో భవిష్యత్తులో ఇస్లాం ప్రచార మైదానములో అవసరమగు అసాధారణ అవసరాలను గుర్తించుచు క్రీ.శ.1987 లో 'వఖ్ఫె నౌ' (జీవితాంకిత) పథకమునకు బీజము వేసిరి. اَلْحَمْدُ لِلّٰهِ. నేడీ బీజము ఒక మహా వృక్షముగా ఎదిగినది. మొత్తము ప్రపంచము నుండి వేలాది సంఖ్యలో జీవితాంకితులు ఇస్లాం సేవకు కంకణం కట్టుకొన్నారు.

నేడు భూభాగంపై ఒక్క అహ్మదియ్యా సంఘములోనే తల్లులు హజ్రత్ మర్యమ్ ఆదర్శమును జీవింపజేయుచు జన్మించక ముందే తమ పిల్లలను దైవ మార్గములో సమర్పించుచున్నారు. కేవలము అహ్మదియ్యా సంస్థలోనే హజ్రత్ ఇబ్రాహీమ్ పద్ధతిలో తమ కుమారులకు శిక్షణ ఇచ్చే తండ్రులు ప్రసాదించబడిరి. బాలలు యవ్వనమునకు చేరుకోగానే హజ్రత్ ఇస్మాయీల్ వలె اِفْعَلْ مَا تُؤْمَرُ అనుచు ఇస్లాం సేవ కొరకు తమ జీవితమును ఒక దృఢ సంకల్పముతో అంకితము చేయుచున్నారు.

పాఠకులారా! ధార్మిక విద్యను పొంది ప్రపంచమునకు మార్గదర్శనము చేయుటకు జీవితాంకిత విశ్వాసులలో ఒక వర్గమును ఏర్పాటు చేయవలెనని పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇట్లు నుడివెను.

وَمَا كَانَ الْمُؤْمِنُونَ لِيَنفِرُوا كَآفَّةً فَلَوْلَا نَفَرَ مِن كُلِّ فِرْقَةٍ مِّنْهُمْ طَآئِفَةٌ لِّيَتَفَقَّهُوا فِي الدِّينِ وَلِيُنذِرُوا قَوْمَهُمْ إِذَا رَجَعُوا إِلَيْهِمْ لَعَلَّهُمْ يَحْذَرُونَ

(అత్తౌబహ్:122) అనగా విశ్వాసులు మొత్తానికి మొత్తము కలిసికట్టుగా బయలు దేరుట అసాధ్యము. కనుక వారు ధర్మజ్ఞానము పొందుటకు, తన జాతి వారిని జాగరూకులుగా చేయుటకు ప్రతి వర్గము నుండి ఒక పక్షము బయలు దేరవలయును. వారు వారి వైపు తిరిగి వచ్చినప్పుడు బహుషః వారు నాశనము నుండి రక్షింపబడుదురేమో!.

పవిత్ర ఖుర్ఆన్ ఆదేశము మేరకు ధార్మిక విద్య, ఇస్లాం ప్రచారము కొరకు సమర్పితుల ఆధ్యాత్మిక సైన్యమును సిద్ధము చేయుటకు ఈ జీవితాంకితుల విద్యాభ్యాసం, వారి శిక్షణ కొరకు సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం క్రీ.శ. 1906లో తాలీముల్ ఇస్లాం పాఠశాలలో "ధార్మిక విభాగము"ను ఏర్పాటు చేసిరి. అనంతరం అది 'మదర్స అహ్మదియ్యా' పేరున ఖ్యాతి చెందినది. నేడు 'జామిఅ అహ్మదియ్యా' పేరున ప్రపంచ వ్యాప్తముగా పేరు ప్రతిష్టలు పొందినది.

ఈ పవిత్ర విద్యాలయ స్థాపన ముఖ్య ఉద్దేశము, కారణమునకు గల నేపథ్య భయమును సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు వ్యక్త పరచిరి. వారిట్లనిరి.

"మన సంస్థలో గొప్ప వ్యక్తులు మరణించుచున్నారు. గొప్ప విధేయులైన మౌల్వీ అబ్దుల్ కరీమ్ గారు, మౌల్వీ బుర్హానుద్దీన్ గారు జిహ్‌లుమ్ మృతి చెందిరి. ఇటులనే ఇతర చాలా మౌల్వీలు మృతి చెందుచున్నారు. కాని విచారమేమనగా మృతి చెందుచున్న వారి ఉత్తరాధికారులు మాకు కనిపించడం లేదు".

(తారీఖె అహ్మదియ్యత్ సంపుటి 2 పుట 412)

గౌ॥ పాఠకులారా! ఇమాముజ్జమాన్ ద్వారా స్థాపించబడిన ఈ విద్యాలయపు ఒక ఆసక్తికరమైన దృశ్యమును చూచుటకు రండి! ఇది ఎంత గొప్ప స్థాయి గల విద్యాలయమో, విద్యార్థులు ఎంతటి గొప్ప ఆధ్యాత్మికత కలిగి, దైవ ప్రేమికులుగా యుండిరో తెలియును. హజ్రత్ హాఫిజ్ రౌషన్ అలి రజియల్లాహు అన్హు ఇట్లనిరి.

"ఒక సారి నేనింకా భుజించలేదు. పాఠము కొరకు నిరీక్షించుచుండగా భోజన సమయము దాటి పోయెను. ఇంతలోనే మా హదీస్ పాఠము మొదలయ్యెను. నేను నా ఆకలిని లెక్క చేయక పాఠములో నిమగ్నమైపోతిని. పాఠము చదువుచున్న విద్యార్థి ధ్వనిని నేను స్పష్టముగా వినుచుంటిని. అంతా చూచుచుంటిని. ఒక్కసారిగా పాఠపు ధ్వని నెమ్మగించెను. నేను జాగరూకునిగా వున్నను నా చెవులు వినకుండా, నేత్రములు చూడకుండా అయిపోయినవి. ఈ స్థితిలో ఒకడు నెయ్యితో చేసిన రొట్టెలు, ఏంచిన మాంసముతో కూడిన, సర్వం సిద్ధం చేసిన భోజనము నా ముందు తీసుకొచ్చి పెట్టెను. నేను ఎంతో అభిరుచితో భుజించడం మొదలు పెట్టినాను. నేను పుష్టిగా భుజించిన తర్వాత ఈ స్థితి మారిపోయినది. అనంతరం నాకు పాఠపు ధ్వని వినిపించడం మొదలైనది. నేను భుజించినట్లు నా శరీరము బరువెక్కినట్లు భావించుచుంటిని. నిజముగా భోజనము చేసిన తార్వాత కలిగే ఆనందము, తృప్తి నాకు కలిగెను. వాస్తవానికి నేనెక్కడికి పోలేదు, నేను భుజించుచున్నట్లు నన్నెవరు చూడలేదు".

(కలామె అమీర్ పుట 50 31 అక్టోబర్ 1912)

విద్యార్థి ఈ స్థితి ఉపాధ్యాయునికి కూడ తెలిసెను. కనుక హజ్రత్ మౌలానా నూరుద్దీన్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. "నా ఉపన్యాసము జరుగుచుండగా హాఫిజ్ రౌషన్ అలి ఆకాశ భోజనము ఆరగించెను. జాగారములోనే రొట్టెలు, కబాబ్ భుజించెను".

పాఠకులారా! ఇమాముజ్జమాన్ ద్వారా స్థాపించబడిన ఈ విద్యా విభాగము 'జామిఅ అహ్మదియ్య' రూపంలో పవిత్ర ఖుర్ఆన్ ప్రస్తావించిన పవిత్ర వృక్షము వలె తన వేర్లను ప్రపంచములోని వివిధ దేశములలో గట్టిగా స్థాపించుకొనినది. దీని శాఖలు ఆకాశమునకు తాకుచున్నవి. దైవ వాగ్దానము మేరకు تُؤْتِيْٓ اُكُلَهَا كُلَّ حِيْنٍ بِاِذْنِ رَبِّهَا దీని తియ్యని ఫలములతో ప్రపంచము ప్రయోజనము పొందుచున్నది.

పాఠకులారా! వృక్షము తన ఫలములతో గుర్తించబడును. ఈ జామిఅ నుండి విద్యాభ్యాసం పొందిన పండితులు ప్రపంచములో విప్లవం సృష్టించిరి. యూరప్, అమెరికా, ఆసియా, ద్వీపములలో ఏ భూభాగమును దైవ ఏకత్వ సందేశము అందించనిదే వదలలేదు. వర్తమాన ఖలీఫా దృఢ సహాయకులుగా నుండి ప్రచార, శిక్షణ మైదానములో విజయము, సఫలముతో కూడిన ప్రపంచములోని ఏ జాతిలో లభించని చరిత్ర సృష్టించుచున్నారు. ఈ విద్యాలయము శుభముతో అల్లాహ్ అహ్మదియ్య సంస్థకు విజయము పొందిన సైనికాధిపతుల రూపంలో ఖాలిదీన్‌లను అందించెను. వీరిని సైనికాధిపతులుగా సత్య శత్రువుల ముందు ప్రవేశపెట్టుచు వాగ్దత్త ఖలీఫతుల్ మసీహ్ హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు ఇట్లనిరి.

"హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ ఖిలాఫత్ కాలములో దాడులు జరుగుచున్నప్పుడు గర్వపడకుము. మీ తలలను (నిదర్శనములతో) విరగ్గొట్టుటకు నా వద్ద ఖాలిద్లు వున్నారని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్హు అనిరి. కాని అప్పుడు నేను తప్ప ఏ ఖాలిద్ లేకుండెను. కానిప్పుడు ఆ ఖాలిద్లు లేరని భావించకుము. ఇప్పుడు మన సంస్థలో అప్పటి కంటే ఎక్కువ ఖాలిద్లు వున్నారు. ఉదా॥ షంస్ గారున్నారు. మౌల్వీ అబుల్ అతా గారున్నారు. అబ్దుర్రహ్మాన్ ఖాదిమ్ గారున్నారు. వీరు శత్రువుల నోరు మూయించే సమాధానములు ఇవ్వగలరు. ఇన్షాఅల్లాహ్. ఇత్తురు కూడ. అల్లాహ్ వీరి కలము, వాక్యములో అధికాధికముగా శుభము కల్గించును".

**(అల్‌ఫజల్ రబ్వా 15 మార్చి 1957)**

గౌ॥ పాఠకులారా! వాస్తవానికి జీవితాంకితులు, వఖ్ఫె నౌ వారు ఖలీఫాకు గట్టి సహాయకులు. నిజమైన రీతిలో వర్తమాన ఖలీఫాయె వారి త్యాగములు దైవ సన్నిధిలో ఆమోదించబడుటకు మార్గదర్శనము చేయును. నాథి హృదయమును అనుసరించునట్లు జీవితాంకితులు వర్తమాన ఖలీఫాకు సంపూర్ణ విధేయులుగా నుండవలెను.

జీవితాంకిత నిజమైన భావమును తెలుపుచు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహ్ ఇట్లనిరి.

"وَاَرِنَا مَنَاسِكَنَا وَتُبْ عَلَيْنَا భావము జీవితాంకిముతో గట్టి సంబంధము గలది. అంకితము స్వీకరించబడిన తర్వాత ఈ దుఆ నేర్పించెను. నీవు మమ్ములను ఎన్నుకొనినందున మేము నీ కొరకు అంకితమైనాము. కనుక నీవు మమ్ములను సేవకు నియమించుము. ఈ ఈ త్యాగములు చేయమని, ఇవి ఇవి మీ త్యాగస్థానములు మాకు చెప్పుము. తర్వాత మాతో అలసత్వములగును, లోపములగును, నీ ఆదేశమును నీ కోరిక మేరకు పూర్తి చేయలేము. అప్పుడు మమ్ములను క్షమించవలెను. పొరపాట్ల నుండి పదే పదే మమ్ములను క్షమించుము".

**(ఖుత్బ ఈదుల్ అజ్‌హియ 5 ఆగస్టు 1987)**

పాఠకులారా! అహ్మదియ్య సంస్థ ప్రపంచవ్యాప్త విజయములకు నిర్వచనమని ఈ ఐదవ ఖిలాఫత్ ఆరంభము నుండే సూచనలిచ్చుచున్నది. ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చుట గురించి హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 17 అక్టోబర్ 2014వ తేదీన సంస్థను ప్రత్యేకంగా సూచించుచు ఇట్లనిరి.

"ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చుటతోనే బైఅత్ ఉద్దేశము పూర్తి అగును. దీని భావమును పొందుటకు ప్రపంచ పనులతో పాటు ధార్మిక విద్యను పొందడం, దానిని ఆచరించడం కూడ తప్పనిసరి. ...గొప్ప ఉద్దేశమును పొందుటకు ఆలోచనను కూడ గొప్పగా చేసుకోవలసిన అవసరమున్నది. స్వార్థము కొరకు కాదు అల్లాహ్ ప్రీతిని పొందుటకు త్యాగము చేయవలెను. ఇస్లాం అందమైన సందేశమును ప్రపంచమునకు అందించు బాధ్యత మనకు అప్పగించబడినది. దీనిని మనము నిర్వర్తించవలెను".

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ వఖ్ఫె నౌ వీరులు అత్యధికంగా, అధిక సంఖ్యలో జామిఅ అహ్మదియ్యలో ప్రవేశము పొంది ధార్మిక అవగాహన, చింతన పొంది దేవుని వైపు ఆహ్వానించు మైదానములో సేవలందించాలని అతి గొప్ప రీతిలో సూచనలిచ్చుచున్నారు. హుజూర్ ఇట్లనిరి.

"ప్రపంచములో ధర్మమును వ్యాపింపజేయుటకు ధార్మిక విద్య అవసరమని నేను మరల సూచించుచున్నాను. ధార్మిక విద్య బోధించు ఉద్దేశముతోనే స్థాపించబడిన సంస్థ ద్వారనే ఈ విద్య ఎక్కువ లభించును. అహ్మదియ్య సంస్థలో ఈ సంస్థ జామిఅ అహ్మదియ్య పేరున గుర్తింపు పొందినది. కనుక నూతన జీవితాంకితులు అధికముగా జామిఅ అహ్మదియ్యలో చేరవలెను."

మరల ఇట్లనిరి.

"జామిఅ అహ్మదియ్యలో ప్రవేశించే వారిలో జీవితాంకితులు అధికముగా యుండవలెను. మన ముందు మొత్తం ప్రపంచపు మైదానము యున్నది. ఆసియా, ఆఫ్రీకా, యూరప్, అమెరికా, ఆస్ట్రేలియా, ద్వీపములు, ప్రతి ప్రాంతమునకు మనము చేరవలెను. ప్రతి ప్రాంతము, ప్రతి ఉపఖండములోనే కాదు, ప్రతి దేశములోనే కాదు, ప్రతి నగరములోనే కాదు, ప్రతి పట్టణములో, గ్రామములో, ప్రపంచములోని ప్రతి వ్యక్తి వరకు ఇస్లాం అందమైన సందేశమును అందించవలసి యున్నది. ఈ కార్యమును కొందరు ప్రచారకులు నిర్వర్తించలేరు".

**(ఖుత్బా జుమా 18 జనవరి 2013)**

హుజూర్ జీవితాంకితులు ధార్మిక విద్యను పొందవలెనని సూచించుచూనే మరో వైపు ఈ సంతానమును తీర్చిదిద్దవలసిన బాధ్యత గల తల్లిదండ్రులకు గొప్ప శిక్షణనిచ్చే సూచనలు కూడ ఇచ్చుచున్నారు. వారిట్లనిరి.

"ఈ జీవితాంకితులు తెలివి తేటల దశకు చేరినప్పుడు సంస్థ కార్యక్రమములలో పాల్గొనునప్పుడు వారు తమను తాము ధార్మిక సేవ కొరకు మాత్రమే సమర్పించవలెనని ఒకే ఒక్క ఆలోచన వారి మెదడులో యుండవలెను. మీ జీవిత ఉద్దేశము ధార్మిక విద్య పొందడమేనని అధికముగా బాలల మెదడులో వేయవలెను. ధార్మిక విద్యాభ్యాసం కొరకు సంస్థ ధార్మిక సంస్థలలో ప్రవేశించుట అనివార్యమని బాలల మెదడులో ఆలోచన కలిగించవలెను. జామిఅ అహ్మదియ్యలో ప్రవేశించు వారి సంఖ్య

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పించుచు వారికి తారస పడే దుష్టుల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనఊజుబిక మిన్ షురూరిహిం"***

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday, 02 Nov 2017 Issue No. 44

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com

ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)

అధికముగా యుండవలెను''.

**(ఖుత్బా జుమా 18 జనవరి 2013, మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్)**

మరల హుజూర్ ఇట్లనిరి.

''అల్లాహ్ సంతానము శిక్షణ కొరకు ఇతర పద్ధతులను సృష్టించవచ్చును. కాని తల్లిదండ్రులే శిక్షణ ఇవ్వవలెనని అతడు చెప్పెను. వీరు ధర్మమునకు ఉపయోగపడుటకు తమ స్థితి ప్రకారము గొప్ప ఉద్దేశమును పొందుటకు వినియోగించుము. తమ పిల్లలు ధార్మిక పనులకు ఉపయోగపడే విధముగా శిక్షణనిచ్చుట అహ్మదీ తల్లిదండ్రుల అతి పెద్ద కర్తవ్యము. అప్పుడే ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చు విషయము, ప్రతిజ్ఞ పూర్తి అగును. ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చు ఆలోచన వారికి బాల్యము నుండే కలిగేటట్టు శిక్షణ ఇవ్వుము. అల్లాహ్ ఈ విషయములను మనకు అప్పగించి పరీక్షించును, బహుకరించును కూడ''.

**(ఖుత్బా జుమా 17 అక్టోబర్ 2014)**

పాఠకులారా! జీవితాంకిత ప్రాముఖ్యత విధితమే. దీని శుభములు అనంతమైనవి. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇట్లు తెలిపెను.

إِنَّ الَّذِينَ قَالُوا رَبُّنَا اللّٰهُ ثُمَّ اسْتَقَامُوا تَتَنَزَّلُ عَلَيْهِمُ الْمَلَائِكَةُ أَلَّا تَخَافُوا وَلَا تَحْزَنُوا وَأَبْشِرُوا بِالْجَنَّةِ الَّتِي كُنتُمْ تُوعَدُونَ

**(హామీమ్ అస్సజ్దా:31)** అనగా నిశ్చయముగా మా ప్రభువు అల్లాహ్, అనుచు, నిలకడగా వుండు, వారిపై తరుచుగా దేవదూతలు ఇట్లనుచు అవతరింతురు. భయపడకుము. దుఃఖించకుము. ఈ స్వర్గము లభించినందులకు సంతోషించుము. దీని వాగ్దానము మీతో చేయబడుచున్నది.

పాఠకులారా! సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవవాణి 'నీవు నా వాడైనచో ప్రపంచమంతా నీదే' ఈ సూక్తి భావనమును స్పష్టముగా వివరించును. అనగా మొత్తం ప్రపంచ పోషకునికి మానవుడు తమ జీవితమును సమర్పించినపుడు అల్లాహ్ అతని కొరకు మొత్తం ప్రపంచమును ధారపోయును. అతడు దైవ అనుగ్రహములు, కరుణలు, శుభములకు వారసుడగును. నిజమైన సంఘటనల ప్రపంచములో దిగి ప్రచార మైదానములో దైవ సహాయముల విశ్వాసభరిత కాంతులను తిలకించుటకు వెళ్లెదము రమ్ము.

జీవితాంకితుల విజయము అల్లాహ్ అనుగ్రహముపై ఆధారపడడమే కాక అసాధారణ రీతిలో వారి ప్రార్థనపై కూడ ఆధారపడి యుండును. అల్లాహ్ వారి ప్రార్థనలను ప్రత్యేకముగా ఆమోదించును. ఒక్కో సారి జీవితాంకితుని జీవితమునకు సంబంధించిన ప్రార్థనల ఆమోదముతో ఇతరుల విశ్వాసమును దృఢపరచును. మరోసారి జీవితాంకితుల ప్రార్థనలను ఇతరుల కొరకు ఆమోదించి వారి మార్గదర్శనమునకు కారణమగును.

మౌలానా నజీర్ అహ్మద్ ముబష్షిర్ గారు ఘానాలో యుండగా వ్యతిరేకులు ఇమామ్ మహ్దీ అవతరించినచో భూకంపము సంభవించవలెనని వాదించిరి. వాస్తవానికి సత్య నిరూపణకు ఇది ప్రమాణము కాదు. ఇటువంటి భవిష్యవాణి కూడ లేకుండెను. కాని వారు ఓ అల్లాహ్ నీవు శక్తిమంతుడవు! నీ శక్తి చిహ్నమును చూపుమని నిరాడంబరతతో కోరిరి. దైవ మహిమ చూడండి! కొన్ని రోజులలోనే మొత్తం ఘానా భూభాగము భూకంపముతో కంపించెను. తద్వారా ఈ విషయము అనేకుల మార్గదర్శనము కొరకు ఉపయోగపడెను.

పాఠకులారా! జీవితాంకిత ప్రచారకులు అనుక్షణం పూర్తిగా అల్లాహ్ రక్షణలో యుందురు. స్వయముగా అల్లాహ్ వారిని ప్రత్యేకముగా రక్షించును. ఇక్కడ నాకు హజ్రత్ మౌలానా రహ్మత్ అలి ఇండోనేషియా ప్రచారకుల సంఘటన గుర్తుకొచ్చెను. ఒక సారి అనుకోకుండా వారి వీధిలో అగ్ని వ్యాపించెను. ఇరుగు పొరుగులో నున్న గృహములను బూడిద చేయుచు వారి నివాసమునకు సమీపములో చేరెను. తుదకు అగ్ని రవ్వలు వారి నివాసముపై పడసాగెను. ఈ సున్నితమైన విషయమును చూసి మీరు వెంటనే గృహమును వదిలి వెళ్లమని ప్రజలు పట్టుబట్టిరి. కాని 'ఇన్షాఅల్లాహ్! ఈ అగ్ని మమ్ములను ఏమి చేయలేదు. ఈ గృహము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సేవకుని, దైవ మార్గములో పని చేయుచున్న వీరుని నివాసము, అగ్ని మా బానిసయే కాదు మా బానిసల బానిస అని హుజూర్‌కు అల్లాహ్ దైవవాణి అందించెను.'' అని వారు పూర్తి నమ్మకము, నిదానముగా చెప్పిరి. హజ్రత్ మౌలానా రహ్మత్ అలి గారింకా మాట్లాడుచుండగానే అకస్మాత్తుగా మేఘాలు కమ్ముకొనెను. కుండపోత వర్షము కురవడం మొదలయ్యెను. అది క్షణాల్లోనే అగ్నిని పూర్తిగా చల్లార్చినది.

జీవితాంకితుడు నమ్మకము, విశ్వాసముతో కూడిన గట్టి పర్వతముపై నిలుచును, ప్రపంచ శక్తులు దానికి తాకి ముక్కలు ముక్కలగునని మనకు ఈ సంఘటన ద్వారా తెలియును.

పాఠకులారా! జీవితము అంకితము చేసినచో ఆహార కొరత ఏర్పడునని కొందరు అవివేకులందురు. విశ్వాస బలహీనత వలన ఇటువంటి ఆలోచన హృదయములో కలుగును. ఎందుకనగా అల్లాహ్ ఆహారము నొసంగువాడు. తనకు అంకితమైన వానిని ఎన్నడు వీడడు. వారి ఆహారము నొసంగడమే కాక వారి సంతానము, వారి బంధు మిత్రులను కూడ బహుమానములతో సత్కరించును.

తిర్మిజి షరీఫ్‌లో ఒక హదీసు గలదు. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజియల్లాహు అన్హు ఇట్లు తెలిపిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హయాంలో ఇద్దరు సోదరులుండిరి. ఒక సోదరుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో విద్య, విజ్ఞానము పొందుటకు వచ్చేవాడు. రెండవ సోదరుడు సంపాదించేవాడు. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో పెద్ద సోదరుడు (ఇతడు సంపాదనలో నాకు సహకరించడం లేదని) తన సోదరుని గురించి ఫిర్యాదు చేసెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇతని శుభము వల్లనే నీకు ఆహారము లభించుచున్నది కావచ్చు. **(తిర్మిజి హదీస్ సంఖ్య 2448)**

ఈ విషయములో ఖాలిదె అహ్మదియ్యత్ అబుల్అతా జాలంధరి గారి ఒక సంఘటన మీ ముందు ప్రవేశపెట్టదలచితిని. వారి సుపుత్రుడు మౌలానా అతావుల్ ముజీబ్ రాషిద్ గారు తమ ఒక వ్యాసములో ఇట్లనిరి.

(రాబోవు సంచికలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz